నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
మంగళవారం | 24 ఫిబ్రవరి 2026 | పేజీలు 8



## పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్

- చక్కటి పనితీరు కనబరిచే ఉద్యోగులకు ఇకపై అభినందన లేఖలు
- తాగునీటి శాంపిళ్ల పరీక్షలకు మొబైల్ ల్యాబ్‌లు అందుబాటులోకి తేవాలి
- ఆస్పత్రుల్లో డాక్టర్ల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలి
- రెవెన్యూ శాఖకు ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం ఉంది
- టెక్నాలజీతో ప్రభుత్వం అందించే సేవలపై అవగాహనకు ప్రత్యేక కార్యాచరణ
- ఆర్‌టిజిఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై సమీక్షలో సీఎం చంద్రబాబు

సూర్యప్రతినిధి, ఒంగోలు

ప్రజలకు మెరుగైన సేవలు అందించడం.. ప్రభుత్వ సేవలను సులభతరం చేయడమే లక్ష్యంగా ఉద్యోగులు, అధికారులంతా పని చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులను ఆదేశించారు. సోమవారం ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఉద్యోగుల పనితీరును మదింపు చేస్తున్న క్రమంలో పనితీరు సరిగా లేని వారిని మోటివేట్ చేయడంతోపాటు బాగా పని చేస్తున్న వారిని గుర్తించి వారిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు సూచించారు. క్షేత్రస్థాయిలో చక్కగా పని చేస్తూ ప్రజల మెప్పు మిగతా 6లో



## వెలిగొండ వైపు సీఎం అడుగులు
# ఎండిన నేలల్లో ఆశల ప్రవాహం

- రేపు వెలిగొండకు సీఎం రాక
- టన్నెల్ పురోగతిపై సమీక్ష
- పనుల్లో వేగం, నాణ్యతపై స్పష్టమైన సందేశం సీఎం
- రూ.456 కోట్ల ఫీడర్ కాలువ లైనింగ్‌తో నీటి వృథా తగ్గింపు
- చివరి ఎకరానికి సాగునీరు చేరేలా ప్రణాళిక
- రాయలసీమ, ప్రకాశం జిల్లాల రైతుల్లో కొత్త ఆశలు
- వెలిగొండ పూర్తి స్థాయిలో సిద్ధమైతే సాగునీటి రంగంలో మైలురాయి
- నీటిపారుదల రంగానికి నూతన దిశ
- అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ ద్వారా సీఎం పర్యటనకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు
- పరిశీలించిన సీఎం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర, కలెక్టర్, ఎస్పీలు

ఎన్నో ఏళ్ల నిరీక్షణకు తెరపడబోతోందా..? ఎండలతో ఎడారిలా మారిన నేలలకు నీటి జలధారలు చేరబోతున్నాయా..? అదే సందేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈనెల 25న మార్కాపురం సమీపంలోని వెలిగొండను సందర్శించనున్నారు. టన్నెల్ పనులను స్వయంగా పరిశీలిస్తూ రూ.456 కోట్ల ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయనున్న ఈ పర్యటన కేవలం అధికారిక కార్యక్రమం కాదు, వేలాది రైతు కుటుంబాల భవిష్యత్తును మలిచే కీలక అడుగుగా మారనుంది. ఇదిలా ఉండగా ముఖ్యమంత్రి వెలిగొండ ప్రాజెక్టు సందర్శన, బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, సీఎం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ అదనపు ఎస్పీ ఎస్వీరమణ ఇతర అధికారులు కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి సమీక్షించారు.

8 లో...



## 25న సీఎం సభను జయప్రదం చేయండి

నీటి పారుదల శాఖా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పిలుపు



4 లో...





## దివ్యాంగులకు బాసటగా మంత్రి గొట్టిపాటి రవికుమార్



8 లో...

## ఎమ్మెల్యే దామచర్లపై అసత్య ఆరోపణలు తగవు

- కార్మిక నగర్ ఇల్లు కూల్చివేతకు టిడిపికి ఎలాంటి సంబంధం లేదు
- మీడియాతో ఏఎంసీ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు హెచ్చరిక

8 లో...





ఢిల్లీలో పార్లమెంట్ హాలులో గృహ, పట్టణవ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, అధికార ప్రతినిధులు

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# పీజీఆర్ఎస్‌లో నమోదైన అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

**సూర్యప్రతినిధి, బాపట్ల**

పీజీఆర్ఎస్ లో నమోదైన అర్జీలను గడువులోగా పరిష్కరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట తెలిపారు. పీజీఆర్ఎస్ కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు మా సమస్యలు పరిష్కరించాలంటూ వినతిపత్రాల ద్వారా జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ట ను వేడుకున్నారు. తన పరిధిలోని వాటికి తక్షణమే ఆమె పరిష్కార మార్గం చూపారు. కొన్నిటిని పరిశీలన, మరికొన్నిటిని విచారించించాలని సంబంధిత అధికారులకు పురమాయించారు. అన్ని మండల



తహసిల్దార్లతో వీక్షణ సమావేశం ద్వారా సమస్యల పరిష్కారంపై ఎవరు అడిగి తెలుసుకున్నారు. తన పరిధిలో లేని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తామని హామీ ఇచ్చారు. పి జి ఆర్ ఎస్ లో 197 అర్జీలు నమోదు అయ్యాయి. నమోదైన అర్జీల ను నిశితంగా పరిశీలించిన తదుపరి పరిష్కరి ంచాలన్నారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచిం చారు. ప్రజలకు మేలు జరగాలంటే అధికారులంతా చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. అధికారుల పనితీరు తోనే ప్రజల సంతృప్తి స్థాయి పెరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఇంచార్జి డి ఆర్ ఓ లవన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎస్ విజయమ్మ, గుంటూరు జెడ్పీ డిప్యూటీ సీఈవో కృష్ణ పాల్గొన్నారు.



## పిజిఆర్ఎస్ రెవెన్యూ క్లినిక్‌లో మూడు అర్జీలు

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని తహశీల్దార్ కార్యాలయం నందు సోమవారం తహశీల్దార్ నాగరాజు ఆధ్వర్యంలో పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల వద్ద నుండి సమస్యలను తెలుసుకొని అర్జీలను స్వీకరించారు. పి జి ఆర్ ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నందు మూడు అర్జీలు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం ఎప్పటినుండో పరిష్కారం కానీ రెవిన్యూ భూ సమస్యలను పరిష్కరించేందుకే పిజిఆర్ఎస్ రెవిన్యూ క్లినిక్ కార్యక్రమం నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నేతాజీ, ఏవో నాగరాజు అన్ని శాఖల అధికారులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి



కారంచేడు, మేజర్‌న్యూస్: బర్డ్ ఫ్లూ పట్ల అప్రమత్తంగా ఉండాలి అని కారంచేడు మండల పశు వైద్యాధికారి డాక్టర్ భాగ్యరాజ్ అన్నారు. ఇటీవల చిత్తూరు ,అన్నమయ్య జిల్లాలలో బర్డ్ ఫ్లూ వైరస్ నేపథ్యంలో ప్రభుత్వం ,పశుసంవర్ధక శాఖ ద్వారా ఇతర ప్రాంతాలవారికి వైరస్ పై అవగాహన కల్పిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించినట్లు తెలిపారు. బర్డ్ ఫ్లూ వైరస్ నివారణకు దూర ప్రాంతాల నుండి కోళ్లను రవాణా చేయవద్దని కోళ్లను రవాణా చేసే వాహన దారులు కూడా తగిన జాగ్రత్తలు పాటించాలని కాకులు గోరింకలు లాంటి పక్షుల వల్ల కూడా ఈ వైరస్ వస్తుందని తెలిపారు. కోళ్ల ఫారాలు కలిగిన రైతులు కూడా తగిన శుభ్రత పరిణామాలు పాటించాలని సూచించారు. దేశీయ కోళ్లు పెంచే రైతులు కూడా వైరస్ నివారణకు తగిన జాగ్రత్తలు పాటించాలని అన్నారు.



## వేంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు

కారంచేడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని తిరుమల నగర్ నందు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం 24వ వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు ఏర్పాట్లు సోమవారం ప్రారంభించారు. ఈనెల 27 నుంచి వచ్చే నెల నాలుగో తేదీ వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. భక్తులు స్వామివారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకోవాలన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు వైద్య పరీక్షలు

కారంచేడు, మేజర్‌న్యూస్: జాతీయ అయోడిన్ లోపం రుగ్మతల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలో పలు పాఠశాలల్లో పీహెచ్సీ ఆధ్వర్యంలో సోమవారం ఎన్ ఐ డి డి సి పి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పిహెచ్సి వైద్యులు డాక్టర్ పృథ్వీరాజ్, డాక్టర్ సాయి ప్రశాంతి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయోడిన్ లోపం వల్ల కలిగే సమస్యలను నివారించడానికి. ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వైద్య పరీక్షల అనంతరం విద్యార్థులకు తగు సూచనలు చేశారు.కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పి ఎస్ జయశ్రీ, వసుధ, ఏఎన్ఎమ్ లు శ్రీలక్ష్మి ఆశాలు పాల్గొన్నారు.

## అయోడైజ్డ్ ఉప్పు మాత్రమే వాడాలి: పిహెచ్‌సి వైద్యాధికారి

నగరం, మేజర్‌న్యూస్: అయోడిన్‌లేని సముద్రపు ఉప్పు వాడటం వలన థైరాయిడ్ లోపం ఏర్పడి గాయిటర్ సంభవించి అనేక సమస్యలేర్పడతాయని, ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా అయోడైజ్డ్ ఉప్పు మాత్రమే వాడాలని ధూళిపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆర్. జాన్ ప్రసాద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని సజ్జావారిపాలెం, ఉల్లిపాలెం ఎంపీపీ పాఠశాలల్లో ధూళిపూడి పిహెచ్‌సి ఆధ్వర్యంలో 6-12 సంవత్సరాల పిల్లలకు "జాతీయ అయోడిన్ లోపం-రుగ్మతలు"పై సర్వే నిర్వహించారు. వైద్యాధికారి జాన్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని పాఠశాలల్లో పిల్లలకు సర్వేలో భాగంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారన్నారు. 90 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, 18 మంది ఇంట్లో వాడే ఉప్పు శాంపిల్స్, 9 మంది



మూత్రం శాంపిల్స్ సేకరించామన్నారు. కార్యక్రమంలో ధూళిపూడి పిహెచ్‌సి డాక్టర్ విష్ణుప్రియ, సూపర్‌వైజరు త్యాగరాజు, హెచ్‌వి సలోమి, ఎంఎల్‌హెచ్‌పి కెజియా, ఎఎన్ఎం నిరోషా, ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థినులకు పౌష్టికాహారం పంపిణీ

పర్చూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ 121 వసంతాల. కార్యక్రమంలో భాగంగా పర్చూరులోని గర్ల్స్ స్కూల్లో రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ తొలుత కేక్ కట్ చేసి అనంతరం విద్యార్థినులకు పౌష్టికాహారం అందజేశారు. పదో తరగతి పరీక్షలు హాజరయ్యే విద్యార్థులను పరీక్షలు ముగిసే వరకు అందజేస్తామని. పరీక్షలలో ప్రథమ ద్వితీయ స్థానాలలో మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు విద్యార్థినిలకు పౌష్టికాహారం అందజేస్తామని రోటరీ అధ్యక్షుడు తోకల కృష్ణమోహన్ అన్నారు కార్యక్రమంలో కార్యదర్శి కోమటి ఆంజనేయులు అసిస్టెంట్ గవర్నర్ నాగబైరుశ్రీనివాసరావు ,పోలిశెట్టి చంద్రశేఖర రావు ,గడ్డిపాటి శ్రీనివాసరావు , పాఠశాల ప్రధానోపాధ్యాయిని అవని , పాఠశాల సిబ్బంది , విద్యార్థినులు పాల్గొన్నారు.

## పర్చూరు, ఇంకొల్లు ఆర్‌అండ్‌బి రోడ్డు విస్తరణ పనులు

పర్చూరు, మేజర్‌న్యూస్: గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని పర్చూరు ఇంకొల్లు ఆర్ అండ్ బి రోడ్డు విస్తరణ పనులు పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో సోమవారం ప్రారంభమయ్యాయి. దీంతో అనేక ఏళ్ళుగా ఎదుర్కొంటున్న వాహనదారులు, స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగనున్నాయి. ఈ రహదారి అనేక గ్రామాలకు ప్రధాన రవాణా మార్గంగా ఉండటంతో పాటు, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాకు కీలకంగా ఉంది. గత కొంతకాలంగా రహదారి దెబ్బతినడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రమాదాలు కూడా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు పలుమార్లు ఏలూరి సాంబశివరావు విజ్ఞప్తి చేశారు. స్పందించిన ఏలూరి ఇంకొల్లు పర్చూరు రోడ్డు విస్తరణకు ఆర్&బీ అధికారులు, కాంట్రాక్టర్, సంబంధిత శాఖల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శాఖల మధ్య సమన్వయం



లోపించడం, సాంకేతిక సమస్యల వల్లే పనులు ఆలస్యమవుతున్నాయని గుర్తించిన ఆయన, అడ్డంకులను తొలగించేందుకు తక్షణ చర్యలు తీసుకున్నారు ప్రజల సౌకర్యం ప్రధాన లక్ష్యంగా పనులలో ఎలాంటి అలసత్వం అవకతవకలు జరగకుండా. నిర్ణీత సమయంలో రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయాలని గుత్తేదారనికి అధికారులకు ఏలూరి ఆదేశాలు జారీ చేశారు.



## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అధికారులు

పర్చూరు, మేజర్‌న్యూస్: పర్చూరు లోని భవనం అంజిరెడ్డి తులాబందుల అర్జునయ్య. కాలేజీలో నిర్వహిస్తున్న ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షా కేంద్రాలను. సోమవారం. పర్చూరు తాసిల్దార్ పీ బ్రహ్మయ్య పర్చూరు ఎస్సై పులి గోపి పరిశీలించారు. ఏర్పాట్లు గురించి ప్రిన్సిపాల్ శేషు కుమారిని అడిగ తెలుసుకున్నారు మొదటిరోజు మొత్తం 226 మంది విద్యార్థులు హాజరయ్యారని శేషు కుమారి తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు పర్చూరు ఎస్సై పులి గోపి పరిశీలించారు.

## విజేతలైన న్యాయవాదులకు బహుమతులు అందజేత

రేపల్లె, మేజర్‌న్యూస్: న్యాయవాదులకు వృత్తి తో పటు క్రీడలు ఆడటంవల్ల మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని సీనియర్ న్యాయవాది మేక పూర్ణచంద్రరావు అన్నారు సోమవారం స్థానిక బార్ అసోసియేషన్ హాలులో 2025-26 సంవత్సరానికి గాను ది అడ్వకేట్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రేపల్లె ఆధ్వర్యంలో ఈనెల 19, 20, 21 తేదీలలో క్యారమ్స్ సింగిల్స్ డబుల్స్ పోటీలు ఆహ్లాదంగా సాగాయి. ఈ పోటీలలో సింగిల్స్ లో విన్నర్ గా ఆళ్ళ.సూరి బాబు, రన్నర్ గా యెశిడూరి చంద్రశేఖర్ డబుల్స్ లో విన్నర్స్ గా ఆళ్ళ సూరిబాబు, దారం క్రాంతికిరణ్ టీమ్, రన్నర్స్ గా సి. హెచ్. వెంకయ్య బాబు, గరిగిపాటి వెంకట గిరిధర్ గెలుపొందారు. గెలుపొందిన విజేతలకు రేపల్లె బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది



మేకా పూర్ణచంద్ర రావు వారి నాయనమ్మ మేక సౌభాగ్యమ్మ (బుల్లెమ్మ) జ్ఞాపకార్థం బార్ అసోసియేషన్ హాలులో బార్ అసోసియేషన్ అధ్యక్షులు జి. వెంకట గిరిధర్ చేతుల మీదగా సింగిల్స్ విన్నర్ కు 2000/- రన్నర్ కు 1,000/-లు, డబుల్స్ లో విన్నర్ టీమ్ కు 2,000/- రన్నర్ టీమ్ కు 1,000/- అందజేశారు. ఈ కార్యక్రమం లో బార్ అసోసియేషన్ స్పోర్ట్స్ కల్చర్ సెక్రటరీ సిహెచ్ కోటేశ్వరరావు,జనరల్ సెక్రెటరీ యు. శ్రీనివాసరావు, న్యాయవాదులు, గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.




## ఏపిటిఎఫ్ మండలాధ్యక్షుడిగా నాగిరెడ్డి

పర్చూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ పర్చూరు మండల అధ్యక్షుడిగా మోదుగుల నాగిరెడ్డి గౌరవ అధ్యక్షుడిగా భత్తుల రామకోటి రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ సీఎం సుభాని, కార్యదర్శులు షేక్ ఖాజావలి, భవనం చింపారెడ్డి ,మద్దిబోయిన శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శులు జంపాణి పద్మావతి ,వెంకటగిరి నాగలక్ష్మిలి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ మండల అధ్యక్షుడు మోదుగుల నాగిరెడ్డి. సోమవారం తెలిపారు. అనంతరం విద్యార్థులకు ప్రగతి విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించి ఏపీటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.



## గుండెపోటుతో వీఆర్వో మల్లికార్జున మృతి

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని నాగేండ్ల ముడుపు గ్రామరెవెన్యూ అధికారి భీమనబోయిన మల్లికార్జునరావు, గుండెపోటుతో ఆదివారం రాత్రి అకస్మాత్తుగా మృతిచెందారు. ఆదివారం హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురం ఏరియాలో తన మేనమామ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాత్రి తన స్వగ్రామం తర్లుపాడుకి తిరుగుప్రయాణ సమయంలో అకస్మాత్తుగా కుప్పకూలిపోయాడు. దీంతో మల్లికార్జునను అక్కడే ఉన్న ఒక ప్రైవేటు వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. విషయం తెలుసుకున్న తర్లుపాడు తహసిల్దార్ కేకే కిషోర్ కుమార్, పలువురు విఆర్వోలు, కార్యాలయ సిబ్బంది వీఆర్వో మల్లికార్జున మృతదేహానికి నివాళులర్పించి, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని హామీఇచ్చారు.

## ఏవో మస్తాన్‌వలి మృతి
### పలువురి సంతాపం

కొమరోలు, మేజర్‌న్యూస్: కొమరోలు మండల పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న సయ్యద్ మస్తాన్ వలి అకస్మాత్తుగా సోమవారం మృతి చెందడంతో స్థానిక ఎంపీపీ అమూల్య, ఎంపీడీవో జెసిహెచ్ చెన్నారావు, ఎంజీవో ప్రసాద్, పలువురు నాయకులు, అధికారులు, సిబ్బంది తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. గత సంవత్సరం ఇంచార్జి ఎంపీడీవోగా పనిచేసిన సయ్యద్ మస్తాన్ వలి గత కొద్ది నెలలుగా అనారోగ్యానికి గురై చికిత్స పొందుతూ విధులు నిర్వహిస్తున్నారు. అయితే హైదరాబాదులో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి వెళ్లిన మస్తాన్వలి అకస్మాత్తుగా మృతి చెందాడు అన్న వార్త కుటుంబ సభ్యులు తెలియజేయడంతో, మండల పరిషత్ అధికారులు, సిబ్బంది కార్యాలయంలో ఆయన ఫోటోకు పూలమాలవేసి, ఆయన ఆత్మకు శాంతి చేకూరేలా కొద్ది నిమిషాలు మౌనాన్ని పాటించి, నివాళు లర్పించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛభారత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న కొప్పరం



సంతమాగులూరు మేజర్‌న్యూస్: మండలంలోని కొప్పరం గ్రామంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మాత్యులు గొట్టిపాటి రవికుమార్ సహకారంతో 45 లక్షల రూపాయల వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు మండల ఐ టీడీపీ మొగిలి సుబ్బారావు తెలిపారు బలి కురవ సంతమాగులూరు ప్రధాన రహదారిలో కొప్పరం గ్రామంలో ప్రధాన రహదారి నుండి గ్రామంలోనికి 560 మీటర్ల డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణము పనులను సోమవారం ప్రారంభించినట్లు సుబ్బారావు తెలిపారు గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో పాటు సొంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ తేలప్రోలు రమేష్ బాబు మండల టిడిపి అధ్యక్షులు చేవూరివాసురెడ్డి రావిరెల కాశీ విశ్వనాథం మస్తాన్వలి. గుంజి శ్రీనివాసరావు గుంజి సుబ్బారావు సయ్యద్ సుభాని సహకారంతో గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మొగిలి సుబ్బారావు తెలిపారు.

# నిర్ణీత గడువులోపు అర్జీలు పరిష్కరించాలి: జిల్లా ఎస్పీ



సూర్య ప్రతినిధి, బాపట్ల: చట్టపరిధిలో విచారించి నిర్ణిత గడువులోపు అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అర్జీ దారులకు భరోసా కల్పించారు. ఎస్పీ సోమవారం జిల్లాపోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారులు పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా తమ సమస్యలను జిల్లా ఎస్పీకి స్వయంగా విన్నవించుకున్నారు. భర్త/అత్తారింటి వేధింపులు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు తదితర పలు సమస్యలతో 70మంది అర్జీదారులు పిజిఆర్ఎస్ కార్యక్రమానికి విచ్చేశారు. ఎస్పీ వారితో ముఖాముఖీ మాట్లాడి, వారి అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. అర్జీలను విచారించి చట్ట పరిధిలో పరిష్కరిస్తామని వారికి భరోసా నిచ్చారు. పిజిఆర్ఎస్ కార్యక్రమం ద్వారా వచ్చిన అర్జీలను నిర్దిష్ట గడువులోగా చట్టపరంగా విచారించి పరిష్కరించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అర్జీల పరిష్కారానికి తీసుకున్న చర్యలపై నివేదికను జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ పి. ప్రభాకర్ తదితర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు 'మీకోసం'కు 75 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మీకోసంకు 75 ఫిర్యాదులు అందాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజలు తమ సమస్యలను పోలీస్ అధికారులకు ప్రత్యక్షంగా వివరించారు. ప్రతి ఫిర్యాదుదారుతో అధికారులు ముఖాముఖీగా మాట్లాడి వారి సమస్యల వివరాలను తెలుసుకున్నారు. అందిన ప్రతి పిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, తక్షణ పరిష్కారం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని బాధితులకు అధికారులు భరోసా ఇచ్చారు. పోలీస్ అధికారులు అందిన ప్రతి ఫిర్యాదును సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, త్వరిత గతిన చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పిసిఆర్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, గుడ్లూరు ఇన్స్పెక్టర్ నరేష్‌కుమార్, సంతమాగులూరు సిఐ కె.వెంకటరావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్‌రావు, ప్యానల్ అడ్వకేట్ బి.బాలాజీసింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

# నల్లమడ వాగులో ఇద్దరు యువకులు గల్లంతు








బాపట్ల మేజర్‌న్యూస్: బాపట్ల నుంచి గుంటూరు వెళ్ళే రోడ్డు మార్గంలోని నల్లమడ వాగు (యార కాలువ)లో ఇద్దరు యువకులు గల్లంతు అయినా సంఘటన సోమవారం చోటు చేసుకుంది.గల్లంతైన వారిలో ఒకరు బాపట్ల మండలం కనకాద్రినగర్‌కు చెందిన యాటగిరి చందు (25), మరొకరు పిట్టలవాని పాలెం మండలం పోతనకట్టవారి పాలెంకు చెందిన పీటా లీలా వంశీకృష్ణ (20) సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపడుతున్న రూరల్ పోలీసులు విరు ఇరువురు సరదాగా ఈత కొడతానికి కాలవలోకి దిగినట్లుగా స్థానికులు తెలిపారు. అయితే సాయంత్రం పూట నల్లమడ వాగు పోటు మీద ఉండటంతో ఇద్దరు యువకులు గల్లంతయినట్లు స్థానికులు తెలిపారు.

# మద్దిన ఏడుకొండలుకు స్వర్ణనంది-2026 అవార్డు




ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: సమాజ శ్రేయస్సు కోసం తనలోని ప్రజ్ఞ, ప్రతిభలతో కళ సాహిత్యలను రంగరించి పౌరాణిక నాటక రూపంలో భారతీయ సంస్కృతిని ద్విగుణీకృతం చేస్తూ భవిష్యత్ తరాలకు నాటకరంగం ప్రాముఖ్యత, విశేషాలను, తెలుపుటకు విశేషంగా కృషిచేస్తున్న ఒంగోలు నేతాజీ కాలనీ నగరానికి చెందిన, ఆల్ ఇండియా కళా రంగం సభ్యులు డా.మద్దిన ఏడుకొండలు యాదవ్‌కి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ నగరానికి చెందిన ఆదర్శ కళానిలయం వారు సోమవారం రాత్రి జూబ్లీహిల్స్, ప్రసాద్ ఫిలిం లాబ్‌లో తెలుగు టెలివిజన్, స్వర్ణ నంది 2026 అవార్డ్స్ ఫంక్షన్లో స్వర్ణ నందిని అవార్డు అందుకున్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ మరింత ఉన్నత స్థాయిలో గౌరవ ప్రతిష్ఠలు పొందాలని ఆయనను అభినందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన సినిమా టీవీ ఆర్టిస్ట్ రాజేంద్ర, న్యూమరాలజిస్ట్ బి.దైవజ్ఞ శర్మ, తెలుగు టీవీ కపుల్స్ కర్రా నగేష్- ప్రీతినిగమ్, సీనియర్ నటులు డైరెక్టర్ అశోక్‌రావు, విజయ్‌యాదవ్, శృతి, నిఖిత చౌదరి, డా.చావల ప్రకాష్‌ల చేతుల మీదుగా అవార్డ్స్ అందుకున్నారు. ఈ సందర్భంగా స్వర్ణ నంది అవార్డు గ్రహీత డాక్టర్ మద్దిన ఏడుకొండలు మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆల్ ఇండియా కళారంగం ప్రతినిధులు డా. ఏడుకొండలును అభినందించారు.



## బాపట్ల జిల్లా బిజెపి యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా రవిచంద్ర

పంగులూరు, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బిజెపి ఓబీసీ యువమోర్చా ఉపాధ్యక్షుడుగా పంగులూరు గ్రామానికి చెందిన చేబ్రోలు రవిచంద్ర ని నియమిస్తున్నట్లు జిల్లా బిజెపి అధ్యక్షులు కొండమది బంగారు బాబు తెలిపారు. బాపట్లలో జరిగిన బిజెపి పార్టీ సమావేశంలో జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షుడిగా రవిచంద్ర ను ప్రకటించారు. రవిచంద్ర గతంలో అద్దంకి నియోజకవర్గం బీసీ సంఘం అధ్యక్షులుగా, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తన సేవలను గుర్తించి తనకు ఉపాధ్య క్షుడిగా నియమించిన జిల్లా బిజెపి అధ్యక్షులు కొండముది బంగారు బాబు ఓబీసీ అధ్యక్షులు గాలం ప్రభాకర్ యాదవ్ రాష్ట్ర నాయకులకు చేబ్రోలు రవిచంద్ర కృతజ్ఞతలు తెలియజేశారు. భారతీయ జనతా పార్టీ అమలు చేస్తున్న పలు సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని రవిచంద్ర తెలిపారు. రవిచంద్ర కు ఉపాధ్యక్ష పదవి రావడం పట్ల జిల్లాలోని పలువురు విశ్వ బ్రాహ్మణ సంఘ నాయకులు, మండల నాయకులు అభినందనలు తెలిపారు.

## టెన్త్ విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ



పంగులూరు,మేజర్‌న్యూస్: పదవ తరగతి విద్యార్థులంతా బాగా చదివి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఓం దివ్య ఇండియన్ గ్యాస్ అధినేత పి చెంచురామారావు అన్నారు. మండల కేంద్రం పంగులూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు శ్రీ ఓం దివ్య ఇండియన్ గ్యాస్ పంగులూరు వారిచే గ్యాస్ వాడకం గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మార్చి 2026 లో పరీక్ష రాసే పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు 71 మందికి ఉచితంగా రైటింగ్ ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఓందివ్య ఇండియన్ గ్యాస్‌ప్రొప్రైటర్ చెంచు రామారావు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోమేపల్లి శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు బాచిన నారాయణ, ఆర్.శ్రీనివాసరావు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరూ పాల్గొన్నారు.

## శాంతకుమారి పరామర్శించిన ముత్తుముల క్రిష్ణకిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: కర్నూలు జిల్లా కర్నూలు పట్టణంలో ఓమ్ని ఆసుపత్రిలో మోక్షగుండం గ్రామానికి చెందిన విశ్వనాథరెడ్డి సతీమణి శాంతకుమారి అనారోగ్యంతో చికిత్స పొందుతున్నారని తెలిసి తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి ఆసుపత్రి వద్దకు వెళ్లి పరామర్శించారు. అనంతరం డాక్టర్‌ని చికిత్స వివరాలు అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని త్వరగా కోలుకోవాలని భరోసా ఇచ్చారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# 25న సీఎం సభను జయప్రదం చేయండి: ఎమ్మెల్యే కందుల

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

ఈనెల 25వ తేదీ మార్కాపురం పట్టణంలోని తర్లపాడు రోడ్‌లోని సాయి బాలాజీ స్కూల్ ఎదుట ప్రాంగణంలో జరగబోయే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభను దిగ్విజయం చేయాలని సోమవారం మార్కాపురం పట్టణంలోని జవహర్ నగర్‌లోని ఎమ్మెల్యే స్వగృహం వద్ద నిర్వహించిన మార్కాపురం పట్టణ, మార్కాపురం మండల మరియు తర్లపాడు మండలాల ముఖ్య నాయకుల సమావేశంలో కార్యకర్తలకు, నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర మాజీ నీటిపారుదల శాఖ మంత్రి, సీనియర్ నాయకులు దేవినేని ఉమామహేశ్వర రావు ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా వారి ఇరువురు మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా చంద్రబాబు నాయుడు మార్కాపురం పట్టణానికి విచ్చేసినప్పుడు కని విని ఎరుగని రీతిగా స్వాగతం పలికి అదే రోజు అపూర్వ స్వాగతం





మార్కాపురం జిల్లా ప్రకటిస్తానని వాగ్దానం చేశారని అధికారంలోకి వచ్చిన వెంటనే సంవత్సర కాలంలోని మార్కాపురం జిల్లాను ప్రకటించి తన మాట నిలబెట్టుకున్నారని, ఇప్పుడు ఈ నెల 25వ తేదీ 12 గంటలకు చంద్రబాబు నాయుడు మార్కాపురం విచ్చేస్తున్నారని మునుపెన్నడూ ఎరుగని రీతిలో ప్రజలు బయటికి వచ్చి అపూర్వ స్వాగతం పలకాలని తద్వారా రాబోయే కాలంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తి మరియు మార్కాపురం జిల్లా అభివృద్ధికి ప్రజలందరూ బయటకు వచ్చి సహకరించాలని పిలుపునిచ్చారు. ప్రజలు ఆరోజు అందరూ సభకు స్వచ్ఛందంగా విచ్చేసి ముఖ్యమంత్రి కి తమ కృతజ్ఞతలు తెలియజేయాలని తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, జనసేన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, బిజెపి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ప్రజలకు ముఖ్యంగా మహిళలు పెద్ద ఎత్తున హాజరై సభను దిగ్విజయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## రైతులకు అందుబాటులో 7767 మెట్రిక్ టన్నుల యూరియా

**సూర్యప్రతినిధి, బాపట్ల**

బాపట్ల జిల్లాలో రబీ సీజన్ కు సంబంధించి 7767 మెట్రిక్ టన్నుల యూరియా రైతులకు అందుబాటు లో ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రబీ సీజను కు సంబంధించి 7767 మెట్రిక్ టన్నులు యూరియా రైతులకు అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలలో 1370 మెట్రిక్ టన్నులు, రైతు సేవ కేంద్రాలలో 662 మెట్రిక్ టన్నులు, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో 162 మెట్రిక్ టన్నులు మరియు ప్రైవేట్ రిటైల్ వ్యాపారుల దగ్గర 2250 మెట్రిక్ టన్నులు మార్క్ ఫెడ్ గోదాములలో 3032 మెట్రిక్ టన్నులు టోకు వ్యాపారుల దగ్గర 274 మెట్రిక్ టన్నులు కంపెనీ గోదాములలో 17 మెట్రిక్ టన్నుల యూరియా మరియు ఎరువులు రైతాంగానికి అందుబాటులో ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, 45 కిలోల యూరియా బస్తా ధర రూ.266.50.యూరియా ను ధరకు మించి విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనబడుతుందని కలెక్టర్ అ ప్రకటనలో తెలిపారు.

# త్రివిక్రమరావుకు సువర్ణకంకణం గోల్డ్ మెడల్ అవార్డు అందజేత

రేపల్లె, మేజర్‌న్యూస్: పురాతన గ్రంథాలను సేకరించి భావితరాల వారికి గ్రంథాల ప్రాముఖ్యతను తెలిపేందుకు ప్రయాస పడుతున్న రేపల్లె ప్రాంతానికి చెందిన పురాతన గ్రంథాల సేవకుడు ఆలమూరీ త్రివిక్రమరావు ను సి.వి. రామన్ అకాడమీ రుద్రాక్ష పీఠం సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త అంబికా దర్బార్ కృష్ణ చేతుల మీదగా సువర్ణకంకణం గోల్డ్ మెడల్ తో ఘనంగా సత్కరించారు.ఐదు రాష్ట్రాల నుండి ఎంపికైన వందమంది సేవా తత్పరులకు ఘన సన్మాన కార్యక్రమం విజయవాడలో నిర్వహించారు. ఈ వేడుకను తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అత్యంత వైభవంగా నిర్వహించారు.సామాజిక, విద్యా, వైద్య, సాంస్కృతిక, మహిళా సాధికారత తదితర విభిన్న రంగాల్లో విశేష



సేవలు అందించిన వ్యక్తులను ఎంపిక చేసి వారికి సువర్ణకంకణం, అవార్డు గ్రహీతలకు ప్రత్యేక స్మారక చిహ్నాలను అందజేశారు. సమాజాభివృద్ధికి సేవా కార్యక్రమాలు అవసరమని, ఇలాంటి సత్కారాలు సేవా దృక్పథాన్ని మరింత ప్రోత్సహిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత త్రివిక్రమరావు మాట్లాడుతూ సత్కారం లభించడం నాకు ఎంతగానో గర్వకారణంగా ఉందని కష్టానికి ఫలితం ఇదే నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రేపల్లె మున్సిపల్ చైర్ పర్సన్ కట్టమంగ, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గూడపాటి శ్రీనివాసరావు, రేపల్లె నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము, టిడిపి సీనియర్ నేత అనగాని శివప్రసాద్, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు కాశ్లేపల్లి ఈశ్వర్ బాబు, మట్టుపల్లి సుబ్బారావు, భీమ్ శంకర్రావు, రఘు, ఆరణి మధుసూదన్ రావు (మధు), తదితరులు అభినందనలు తెలిపారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన అధికారులు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**

ఈ నెల 25వ తేదీన మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి చేపట్టాల్సిన ముందస్తు ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టాలని మార్కాపురం జిల్లా ఇంచార్జి కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. మార్కాపురం పట్టణంలోని సాయి బాలాజీ పాఠశాల ఎదురు ఈ నెల 25వ తేదీన జరగబోవు ముఖ్యమంత్రి బహిరంగ సభ ముందస్తు ఏర్పాట్లను సోమవారం ఉదయం జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాస రావులతో కలిసి పరిశీలించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఏ శాఖకు కేటాయించిన విధులను ఎలాంటి లోటుపాట్లు తావివ్వకుండా పటిష్టంగా చేపట్టాలన్నారు. హెలిప్యాడ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టడంతో పాటు, అవసరమైన బ్యారికేడింగ్ ఏర్పాట్లు చేపట్టాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. కార్యక్రమానికి విచ్చేసే



విఐపిలకు, అధికారులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పార్కింగ్ ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని కలెక్టర్, పోలీసు అధికారులకు సూచించారు. జిల్లా ఎస్పి హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనను పురస్కరించకుని అవసరమైన బందోబస్తు, పార్కింగ్ ఏర్పాట్లు పటిష్టంగా చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఇంచార్జి సబ్ కలెక్టర్ శివరామిరెడ్డి, ఒంగోలు ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా పరిషత్ సిఈఓ చిరం జీవి, డిపిఓ వెంకటేశ్వర రావు, డీఆర్డీఏ పీడీ నారాయణ, డ్వామా పీడీ జోసెఫ్ కుమార్, తదితరులు ఉన్నారు.

# సేవా కార్యక్రమాలకు దక్కిన పురస్కారం

మార్టూరు, మేజర్‌న్యూస్: రెండున్నర దశాబ్దాలుగా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు గాను మండలంలోని వలపర్ల గ్రామానికి చెందిన సయ్యద్ కరీముల్లా ఆదివారం రాత్రి హైదరాబాదులో విశిష్ట బంగారు నంది పురస్కారం అందుకున్నారు. 1988 లో గ్రామం లో నేతాజీ విద్యా సంస్థ ను స్థాపించి న కరీముల్లా వందలాదిమంది విద్యార్థులకు విద్యను అందిస్తున్నారు. నెహ్రూ యువ కేంద్రం ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి రెండుసార్లు ఉమ్మడి ప్రకాశం జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా అవార్డులు అందుకున్నారు. ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులను అందు కున్నారు. కరిముల్లా సేవలను గుర్తించిన ఆదర్శ కళానిలయం హైదరాబాదు వారు జూబ్లీహిల్స్ ప్రసాద్




ఫిలిం ల్యాబ్ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో బంగారు నంది పురస్కారం అందుకున్నారు. ఆదర్శ కళ నిలయం ఫౌండర్ చీరాల ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రముఖ టెలివిజన్ నటులు మరియు డైరెక్టర్ అశోక్ రావు, డాక్టర్ రోజా భారతి మరియు టీవీ ఆర్టిస్ట్ నికిత చౌదరి లు కరిముల్లా ను ఘనంగా సత్కరించి సన్మానించి పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా కరిముల్లాను వలపర్లకు చెందిన పలువురు అభినందించారు.

# రైతుల కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు





దర్శి, మేజర్‌న్యూస్: అన్నదాత ఆర్థికంగా ఎదగాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏర్పాటు చేశారని రైతుల పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించేందుకు మార్కుపేడ్ ద్వారా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని దర్శి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. మార్కెట్ యార్డ్‌లో కందులు కొనుగోలు కేంద్రాన్ని డాక్టర్ లక్ష్మి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మి మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించి దళారి వ్యవస్థ నిర్మూలించేందుకు మార్కుపేడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నట్లు డాక్టర్ లక్ష్మి పేర్కొన్నారు రైతుల కష్టం తెలిసిన నాయకుడు చంద్రబాబు అని రైతుల అభ్యున్నతికి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని డాక్టర్ లక్ష్మి అన్నారు. నియోజకవర్గ పరిధిలో 11 కందులు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. దర్శి మండలంలో రెండు కురిచేడు మండలంలో మూడు ముండ్లమూరులో మూడు తాళ్లూరులో రెండు దొనకొండలో ఒకటి కందులకొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు ప్రభుత్వం కందులు కింటాకి 8000 మద్దతు ధర ప్రకటించిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కుపేడ్ మేనేజర్ హరికృష్ణ, మాజీ ఎమ్మెల్యే నారపుశెట్టి పాపారావు, ఏఎంసీ చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య సొసైటీ అధ్యక్షులు కలవకలను చంద్రశేఖర్ మండల టిడిపి అధ్యక్షులు మారెళ్ళ వెంకటేశ్వర్లు, పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్న, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలను పరిష్కరించాలనే లక్ష్యంతో 'మీ కోసం'

మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించుటయే లక్ష్యంగా జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఐపియస్. ఆదేశాల మేరకు మార్కాపురం డి.ఎస్.పి యు.నాగరాజు, కనిగిరి డి.ఎస్.పి సాయి ఈశ్వర్ యశ్వంత్, పోలీస్ అధికారులు సోమవారం మార్కాపురం జిల్లా పోలీస్ కార్యాలయంలో 'మీకోసం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లాలో నలదిక్కుల నుండి వచ్చిన ఫిర్యాదులను పోలీస్ అధికారులు స్వీకరించి వారితో మాట్లాడి వారి ఫిర్యాదుల గురించి వివరంగా అడిగి తెలుసుకున్నారు. అందిన ప్రతి ఫిర్యాదుపై చట్ట ప్రకారం విచారణ జరిపి, సత్వర పరిష్కారం కల్పిస్తామని బాధితులకు భరోసా కల్పించారు. అదేవిధంగా అందిన ఫిర్యాదుల వివరాలను సంబంధిత



పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియజేసి, చట్ట ప్రకారం విచారణ జరిపి భాదితులకు న్యాయం అందించేలా చూడా లన్నారు. కార్యక్రమంలో ప్రధానంగా భూ వివా దాలు, ఉద్యోగ మోసాలు, కుటుంబ కలహాలు, ఆర్థిక మోసాలు, చీటింగ్ కేసులు, ఇతర సమస్యలపై ప్రజలు ఫిర్యాదులు చేశారు. కార్యక్రమంలో పొదిలి సీఐ యం. రాజేష్ కుమా ర్, త్రిపురాంతకం సీఐ అస్సాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితులకు బాసటగా మంత్రి గొట్టిపాటి రవికుమార్





పంగులూరు, మేజర్‌న్యూస్: అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న బాధితులను ఆదుకోవడం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా చేయూతనందిస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. అద్దంకి రూరల్, జె.పంగులూరు, కొరిశపాడు మండలాలకు చెందిన 91 మంది లబ్ధిదారులకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా కూటమీ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు సీఎంఆర్‌ఎఫ్ సహాయం ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తోందని మంత్రి గొట్టిపాటి తెలిపారు. పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లం నేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహన్‌రావు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, పూనాటి సింగరు, యెనికపాటి కృష్ణమోహన్, గుదిబండ్ల చిన్న ఆదిరెడ్డి, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బ్యాంకు గ్యారెంటీ లేని సబ్సిడీ రుణాలను ఎస్టీలకు అందజేయాలి

**మంత్రి సంధ్యారాణికి ఎంఎస్‌పిఎస్ వినతి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని ఎస్టీలకు బ్యాంకు గ్యారెంటీ లేని నూరు శాతం సబ్సిడీ రుణాలను, ఈ ఆర్థిక సంవత్సరంలోనే అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని మాదిగ సంక్షేమ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ సోమవారం వెలగపూడిలోని రాష్ట్ర సచివాలయంలో గిరిజన సంక్షేమం, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యా రాణిని కలుసుకొని వారికి వినతిపత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు రెండు సంవత్సరాలు కావస్తున్న, ఎస్.టి.కార్పొరేషన్ల ద్వారా అందించాల్సిన ఋణ సహాయాన్ని అందించడం లేదన్నారు. మహిళా శిశు సంరక్షణకు పెద్దపీట వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ పోరాట సమితి ప్రతినిధులు తేళ్ల జయరాజ్, బక్క ఆనంద్, అత్తంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# కెజిబివిని సందర్శించిన సమగ్ర శిక్ష అధికారి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం సిఎస్ పురంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంను సమగ్రశిక్ష ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనిల్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహణ విద్యాప్రమాణాలు విద్యార్థినులకు అవసరమైన మౌళిక వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటర్ పరీక్షా కేంద్రం సందర్శించి విద్యార్థులకు ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ముందుగా రాయాలని తగిన జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థినులతో విద్యాభ్యాసన వంద రోజుల ప్రణాళిక పురోగతి పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కెజిబివి సిబ్బంది విధుల పట్ల నిర్లక్ష్యం లేకుండా భాద్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కెజిబివి సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల అర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టండి

**రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**

**జిల్లా కలెక్టర్ కల్పనాకుమారి అధికారులకు ఆదేశం**

**'మీకోసం'లో 341 అర్జీలు స్వీకరణ**

ఒంగోలు, మేజర్‌న్యూస్: 'మీకోసం' అర్జీల పరిష్కారంలో సహేతుకత ముఖ్యమని జిల్లా జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి చెప్పారు. ముఖ్యంగా రెవెన్యూ సమస్యలపై మరింత దృష్టి సారించాలని స్పష్టం చేశారు. ఒంగోలు కలెక్టరేట్‌లోని 'గ్రీవెన్స్' హాలులో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం – పిజిఆర్ఎస్), రెవెన్యూ క్లినిక్ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లతో కలిసి ప్రజల నుంచి ఆమె అర్జీలను స్వీకరించారు. వచ్చిన అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ సత్వరం పరిష్కరించేలా ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక, రెవెన్యూ క్లినిక్‌ల ద్వారా వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులు సంతృప్తిచెందేలా నిర్ణీత గడువులోపు తప్పనిసరిగా నాణ్యమైన పరిష్కారం చూపాలని ఆదేశించారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 341 వినతులు వచ్చాయి. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కళావతి, శ్రీధర్ రెడ్డి, లక్ష్మీజ్యోతి, మాధురి, జాన్సన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుతున్న ఉపాధ్యాయుడు

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు పౌష్టికంగా మానసికంగా ఎదిగేందుకు తమ సొంత నిధులను హెచ్చించి పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాడు. మండలంలోని శామంతపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపులేటి రవికుమార్ తన సొంత నిధులను వెచ్చించి విద్యార్థులు మానసికంగా పౌష్టికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడు. నిత్యం పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహార అందిస్తూ విద్యార్థుల తల్లిదం డ్రుల చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రస్తుతం వేసవి సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులకు పుచ్చకాయలను అందించారు అంతేకాకుండా విద్యార్థులకు ప్రతిరోజు ఏదోక పౌష్టికాహారం ఉపాధ్యాయుల రవికుమార్ అందిస్తూనే ఉన్నారని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేశారు. ఎండలకు తిరగద్దని వడదెబ్బకు గురికావద్దని వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా రవి తెలియజేస్తున్నారు.

# ఘనంగా రేణుకమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవం



పంగులూరు, మేజర్‌న్యూస్: రాయిని వారి వంశదేవర శ్రీ రేణుకమ్మతల్లి ఆలయ వార్షికోత్సవ వేడుకలు రాయిని వంసస్తులు మూడు రోజులుగా ఘనంగా నిర్వహిస్తున్నారు.. మండల కేంద్రం పంగులూరులోని రాయిని వారి వంశ దేవర శ్రీ రేణుకమ్మ తల్లి ఆలయం ప్రతిష్ట కార్యక్రమాలు నిర్వహించి సంవత్సరం అయిన సందర్భంగా శ్రీ రేణుకమ్మ తల్లి దేవర ఉత్సవ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు మూడవరోజు రేణుకమ్మతల్లి ఆలయం వద్ద రాయిని వంశస్తులంతా మాతుడిపి కార్యక్రమం నిర్వహించారు. మేళతాళాలతో భారీగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తూ గ్రామోత్సవం చేశారు. ప్రతిష్టాచార్యులు వేముల శ్రీహరి చౌదరి ఆధ్వర్యంలో ఉదయం నుంచి రేణుకమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పలు విశేష ద్రవ్యాలతో అభిషేకాలు నిర్వహించారు. రాయిని వంశస్థులు అమ్మవారికి పొంగళ్ళు సమర్పించారు. అనంతరం పలువురు దంపతులు విటలపై కూర్చొని రేణుక అమ్మ వారికి శాంతి హోమం నిర్వహించారు. అనంతరం పూర్ణాహుతి మహా నివేదన, మంత్రపుష్పం అమ్మవారికి సమర్పించారు. మాజీ ఎమ్మెల్యే బాచిన చెంచు గరటయ్య, మాజీ జెడ్పిటిసి బాచిన చెంచు ప్రసాద్‌లు ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వార్షికోత్సవ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్ అలంకరణల తో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. పలు దూర ప్రాంతాల నుంచి కూడా రాయని వంశస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం మహిళలతో ఏర్పాటుచేసిన కోలాట కార్యక్రమం అందరిని ఆకట్టు కుంది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ రాయిని తిరుపతి రాయుడు, రాయిని రామనాథం, రాయిని రామారావు, రాయిని వెంకట సుబ్బారావు, రాయిని రామకృష్ణ, కోటేశ్వరరావు, సుబుద్ధి, వీరనారాయణ, రాయిని వంశస్థులు, రాయిని వారి ఆడపడుచులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో జిల్లాస్థాయి క్రీడల పోటీలు ప్రారంభం



మార్కాపురం, మేజర్‌న్యూస్. ప్రకాశం జిల్లాలో విద్యా రంగంలో విశిష్ట గుర్తింపు పొందిన కృష్ణచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలు కిట్స్ కేప్ 2కె 26" ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో జరిగిన ఈ ప్రారంభోత్సవం వైభవంగా సాగింది.సంస్థ కార్యదర్శి, ప్రతినిధి అన్నా కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా. వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా. ఎ. రంగనాయకులు, క్రీడల కన్వీనర్ రామ్మోహన్, క్రీడా కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.ఉదయం విద్యార్థుల సమీకరణతో కార్యక్రమం ప్రారంభమైంది. హౌస్ వారీగా విద్యార్థులు సముచిత దుస్తుల్లో, క్రమశిక్షణతో మైదానంలో నిలబడి మార్చ్ పాస్ట్‌కు సిద్ధమయ్యారు. మార్చ్ పాస్ట్ సందర్భంగా దళాలు సమన్వయంతో అడుగులు వేస్తూ ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించాయి. తదుపరి జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కళాశాల పతాకం మరియు క్రీడోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒలింపిక్ క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించబడింది. ప్రతిభావంతులైన విద్యార్థులు జ్యోతిని మైదానానికి తీసుకువచ్చి ముఖ్య అతిథికి అందజేశారు. అన్నా కృష్ణ చైతన్య క్రీడా జ్యోతిని వెలిగించడంతో క్రీడోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టబడింది.శాంతి, ఐక్యత, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా తెల్ల పావురాలను విడుదల చేశారు. అనంతరం స్పోర్ట్స్ కెప్టెన్ నేతృత్వంలో క్రీడా ప్రతిజ్ఞ నిర్వహించబడింది. విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో, నిజాయితీతో పోటీలు నిర్వహిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ప్రారంభ మ్యాచ్‌కు జట్ల పరిచయం చేసి, నాణెం విసిరి టాస్ నిర్వహించారు. ముఖ్య అతిథి తొలి ప్రతీకాత్మక ఆటను ప్రారంభించడంతో పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి.

**ప్రముఖుల ప్రసంగాల సారాంశం**

అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ, క్రీడలు కేవలం గెలుపు–ఓటములకు పరిమితం కావని, అవి వ్యక్తిత్వ నిర్మాణానికి బలమైన పునాది అని పేర్కొన్నారు. క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన, నాయకత్వ లక్షణాలు క్రీడల ద్వారా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. జిల్లాలోని యువ క్రీడాకారులకు ఉత్తమ వేదికగా కిట్స్ కళాశాల నిలుస్తుందని చెప్పారు. అన్ని క్రీడా పోటీలు ప్రారంభించారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## ప్రభుత్వ ఉద్యోగం పేరుతో రూ.15లక్షల టోకరా

### ఉద్యోగం వస్తే పెళ్లి అవుతుందని అప్పుచేసి మరీ కట్టానని బాధితుడి ఆవేదన

### చేసేది లేక న్యాయం చేయాలని ఎస్పీని ఆశ్రయించి ఫిర్యాదు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఉద్యోగం వస్తే పెళ్లి అవుతుందని భావించిన యువకుడి వద్ద 15 లక్షలకు ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామంటూ కాజేసిన కేటుగాళ్లు 15 నెలలు దాటినా ఉద్యోగం రాకపోవడం, అప్పు తెచ్చిన వారి నుంచి తీర్చమని ఒత్తిడిని భరించలేక, మోసపోయానని భావించిన యువకుడు సోమవారం గ్రీవెన్స్‌లో జిల్లా ఎస్పీని ఆశ్రయించారు. వివరాల్లోకి వెళితే... బాపట్ల జిల్లా కారంచేడు మండలం జరుబులవారిపాలెంనకు చెందిన నల్లూరి మనోజ్‌కుమార్ ఉద్యోగం కోసం తెనాలి మండలం అంగల కుదురు గ్రామానికి చెందిన స్నేహితుడిని ఆశ్రయించాడు. ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖలో ఉద్యోగం ఇప్పిస్తానని స్నేహితుడి తండ్రి గిరి నమ్మించాడు. స్నేహితుడి తండ్రి గిరి, గుంటూరుకు చెందిన పసల వీరవెంకట సూర్యకుమార్‌లు ఇద్దరు కలిసి యువకుడితో 15లక్షలకు బేరం కుదుర్చు కున్నారు. యువకుడు నాలుగు దఫాలుగా చెల్లిస్తానని, 04-09-2024న 5 లక్షలు నగదు రూపంలో, 06-09-2024న లక్ష రూపాయలు ఫోన్‌పే ద్వారా,07-09-2024న లక్షరూపాయలు ఫోన్‌పే ద్వారా, 09-09-2024న చెక్కు ద్వారా 3 లక్షలు, అదేరోజు 5 లక్షలు నగదు రూపంలో పసల వీర వెంకట సూర్యకుమార్ కు వారు సూచించిన మరో ఇద్దరికి చెల్లించారు. 09-09-2024న యువకుడిని వీరందరూ కలిసి విజయవాడ పట్టణం తాడిగడప ఆంధ్రప్రదేశ్ మైనింగ్ శాఖ ఆఫీసుకు తీసుకెళ్లారు. తాడిగడప కార్యాలయంలోనికి యువకుడిని వెళ్లి జాయినింగ్ లెటర్ తెచ్చుకొమ్మని చెప్పి వీరందరూ కార్యాలయం వెలుపల వేచి ఉన్నారు. అక్కడ కార్యాలయం సిబ్బంది యువకుడు మనోజ్‌కు ప్రభుత్వ లోగో ఉన్న కాగితంపై గ్రీన్ ఇంకుతో సంతకం పెట్టి ఇస్తూ 40,900 రూపాయల వేతనంతో జూనియర్ అసిస్టెంట్‌గా 19-09-2024న బాపట్లలో జాయిన్ అవ్వాలని తెలిపారు. అదే రోజు ప్రొసీడింగ్స్ ఇచ్చి, మూడు నెలల పాటు శాండ్ రీచ్‌లో ట్రైనింగ్ ఉంటుందని తెలిపారు. 21-12-2024న బాపట్ల మైనింగ్ ఆఫీసులో కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చి, మూడు రోజుల్లో శాండ్ రీచ్‌కు తీసుకెళ్తామని చెప్పారు. 25-12-2024న బాపట్ల ఆఫీసులో ఎంట్రీ పాస్ ఇచ్చారు. 26-12-2024న అనూరాధ అనే మహిళ విజయవాడ ఆఫీసు నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి సర్టిఫికెట్‌లు వాట్సాప్ చేయమని చెప్పార. అనుమానం వచ్చిన యువకుడు వారిని గట్టిగా నిలదీయడంతో 29-12-2024న బాపట్ల ఆఫీసుబాయ్‌తో ఐడీ కార్డు ఇప్పించారు. 09-01-2025న మూడు నెలల ట్రైనింగ్ అమౌంట్ అని 18వేలు బాధిత యువకుడి అకౌంట్‌కు వేశారు. కొన్ని రోజులు తరువాత సూర్య, వెంకట్, శ్రీనివాసరెడ్డి, అనూరాధలు ఫోన్‌లకు స్పందించకపోవడంతో యువకుడు ఏప్రిల్ 2025న సూర్య ఇంటికి వెళ్లి నిలదీశారు. సూర్య 10లక్షల చెక్కును యువకుడికి ఇచ్చి, మూడు నెలల్లో డబ్బులు ఇవ్వకపోతే చెక్కు వేసుకోమని తెలిపారు. బాధిత యువకుడు తర్వాత కొన్ని నెలలకు చెక్కు వేస్తే బ్యాలెన్స్ లేదంటూ బౌన్స్ అయింది కాలయాపన చేస్తూ ఇప్పుడు ఫోన్లు కూడా సరిగా ఎత్తకపోవడంతో చేసేది లేక న్యాయం చేయాలని జిల్లా ఎస్పీని, బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ తమకు న్యాయం చేయాలని ఆశ్రయించారు.

## విద్యార్థులకు పారిశ్రామిక రంగంపై అవగాహన

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పియంశ్రీ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పారిశ్రామిక వ్యాపార రంగాలకు ఇండస్ట్రియల్ సందర్శన చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కనిగిరి 132కెవి ఉపవిద్యుత్ కేంద్రం అదేవిధంగా సూపర్ మార్కెట్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగలపై అవగాహన కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పారిశ్రామిక వ్యాపార రంగాల సందర్శన ఉపయోగపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైల్ ఓకేషనల్ ట్రైనర్ యం.రవి, ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ పి.మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫ్లైఓవర్ల కింద శుభ్రత, గ్రీనరీకి చర్యలు తీసుకోండి

**ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ విజ్ఞప్తి**



ఒంగోలు టౌన్, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంతో పాటు పలు పట్టణాల్లో జాతీయ, రాష్ట్ర రహదారులు మరియు రైల్వే ఫ్లైఓవర్ల కింద భాగాలు అపరిశుభ్రంగా మారుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తూ, వెంటనే శుభ్రపరిచే చర్యలు తీసుకుని గ్రీనరీ ఏర్పాటు చేయాలని ఒంగోలు సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు కొల్లా మధు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు జాతీయ రహదారుల శాఖ, రాష్ట్ర ఆర్ అండ్ బి విభాగం, రైల్వే ఉన్నతాధికారులకు ఆయన లేఖ రాశారు. దేశ, రాష్ట్రాల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భారీ ఎత్తున రహదారులు నిర్మించడం అభినందనీయం అని ఆయన పేర్కొన్నారు. రహదారుల విస్తరణతో నగరాలు, పట్టణాలు, గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ఆర్థిక పరిస్థితులు మెరుగుపడతాయని చెప్పారు. అయితే ఫ్లైఓవర్లు, అండర్ బ్రిడ్జిల నిర్మాణం అనంతరం వాటి కింద భాగాలను పర్యవేక్షణ లేకుండా ఖాళీగా వదిలేస్తుండటం సమస్యగా మారిందన్నారు. చాలా చోట్ల బ్రిడ్జిల పిల్లర్ల మధ్య ఖాళీ ప్రదేశాల్లో పిచ్చి మొక్కలు పెరిగి, చెత్త డంపింగ్ కేంద్రాలుగా మారుతున్నాయని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని, మందుబాటిళ్లు, కండోమ్ ప్యాకెట్లు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఫలితంగా ప్రజలకు అసౌకర్యం కలగడమే కాకుండా, నగర సౌందర్యం దెబ్బతింటోందన్నారు.

# పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్

**మొదటి పేజీ తరువాయి** పొందిన ఉద్యోగులను గుర్తించి ప్రోత్సహిస్తే బాగుంటుం దంటూ సీఎం సూచనపై పలువురు అధికారులు బాగుంటుందని అభిప్రాయపడ్డారు. బాగా పనిచేసే ఉద్యోగులకు ఈ తరహా అభినందించడం ఇదే తొలిసారి అవుతుందని చెప్పారు. ఈ రకమైన విధానం వల్ల ఉద్యోగుల్లో పోటీతత్వం పెరుగుతుం దని ఉన్నతాధికారులు అభిప్రాయపడ్డారు. బాగా పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించడంతో పాటు వారికి అభినందన లేఖలు పంపాలని సీఎం ఆదేశించారు. ఓ వైపు పని తీరు మదింపు చేస్తూనే మరోవైపు ప్రతి నెలా బాగా పని చేస్తున్న ఉద్యోగులకు అభినందన లేఖ పంపాలని స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయా శాఖల ఉన్నతాధికా రులు చర్యలు తీసుకోవాలని సీఎం చెప్పారు. బాగా పని చేస్తున్న ఉద్యోగులకు అప్రిసియేషన్ లెటర్లు ఇవ్వడమే కాకుండా వారి వ్యక్తిగత రికార్డుల్లో కూడా వీటిని నమోదు చేయాలని సీఎం ఆదేశించారు. బాగా పని చేస్తున్న వారిని ప్రోత్సహిస్తూనే పనితీరు సరిగాలేని వారిని మోటివేట్ చేసేలా చర్యలు తీసుకునే అంశంపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టాలని చెప్పారు.

ఇక పనితీరు ఆధారంగా ఉద్యోగులకు వెయిటేజ్ ఇవ్వాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పిహెచ్‌సిలు నుంచి మొదలుకుని అన్ని స్థాయిల్లోని ఆస్పత్రుల్లో పారిశుద్ధ్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి. ఎవరైనా పారిశుద్ధ్యాన్ని సరిగా నిర్వహించకుంటే సదురు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలను బాధ్యులుగా చేయాలని సూచించారు. గతంతో పోల్చుకుంటే దేవాలయాల్లో సిబ్బంది పనితీరు కొంత మెరుగైనా మరింత ఇంప్రూవ్ చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజలకు సౌకర్యాలు కల్పించడంతోపాటు జీరో కరెప్షన్ ఉండేలా చూడాలి. ఏసీబీని యాక్టివేట్ చేసే పరిస్థితి రాకూడదు. సరిగా పని చేయని తహసీల్దార్లను పక్కన పెట్టే పరిస్థితి తెచ్చుకోవద్దని హెచ్చరించారు. బాగా పని చేసే డిప్యూటీ తహసీల్దార్లను గుర్తిస్తున్నామని, రెవెన్యూ శాఖకు ఫ్రెష్ లుక్ తీసుకురావాల్సిన అవసరం కన్పిస్తోందని చెప్పారు.

**టెక్నాలజీతో అందించే సేవలపై ప్రజలకు అవగాహన**

"ప్రభుత్వం పెద్ద ఎత్తున టెక్నాలజీని వినియోగించి సేవలు అందిస్తోంది. అలాగే పరిపాలనలోనూ టెక్నాలజీని అడాప్ట్ చేసుకుంటోంది. ప్రభుత్వం టెక్నాలజీ ద్వారా అందించే సేవలపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. దీని కోసం మీ సేవ, డ్వాక్రా సంఘాలు, ప్రణాళిక విభాగం వంటి వాటితో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. ఆన్ లైన్లో, ఆఫ్ లైన్లో టెక్నాలజీ వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ఇటీవల ఢిల్లీలో ఏఐ-ఇంపాక్ట్ సదస్సుకు హాజరయ్యాం. అక్కడ ప్రదర్శించిన టెక్నాలజీలను అధ్యయనం చేయాలి. అలాగే రాష్ట్ర ప్రభుత్వం చేసుకున్న ఏడు ఎంఓ యూలను ఏ విధంగా అమల్లో పెట్టాలనే అంశంపై కార్యాచరణ సిద్ధం చేయాలి. ఈ మేరకు మున్సిపల్, వైద్యం, వాణిజ్య పన్నుల, ఐటీ, ఇండస్ట్రీస్ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు ఫోకస్ పెట్టాలి."అని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

ఈ సమీక్షలో రెవెన్యూ, ఆర అండ్ బి, దేవదాయ, వైద్యారోగ్యం, పట్టణాభివృద్ధి, రవాణ, అగ్నిమాపక శాఖలకు చెందిన ఉన్నతాధికారులు హజరయ్యారు.

# 25న ఛలో విజయవాడకు ఎస్‌టియు పిలుపు

**మొదటి పేజీ తరువాయి** ఒంగోలు, మేజర్‌న్యూస్: ఎన్నికల సమయంలో ఉద్యోగులు, ఉపాధ్యా యులు, పెన్షనర్లకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎస్.టి.యు జిల్లా అధ్యక్షుడు టీకేఎస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్. దేశా నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి సుమారు 20 నెలలు గడిచినా ఎన్నికల మేనిఫెస్టోలో చేసిన హామీల అమలుపై స్పష్టత లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 11వ పీఆర్‌సీలోని బకాయిల చెల్లింపు, 12వ పీఆర్‌సీ కమిటీ నియామకం, మధ్యంతర భృతి తక్షణ ప్రకటన, సీపీఎస్ రద్దు, పదవీ విరమణ రోజే పూర్తి పెన్షన్ చెల్లింపు, మెమో నెంబర్ 57 అమలు, పెండింగ్ డీఏల విడుదల వంటి హామీలు ఇంకా నెరవేర్చలేదని పేర్కొన్నారు. చెల్లించవలసిన బకాయిలు సుమారు రూ.34వేల కోట్లకు చేరుకున్నాయని, ఉద్యోగులుఉపాధ్యాయులుపెన్షనర్లు ఆర్థికంగా నష్టపో తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరికి నిరసనగా రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో మూడు దశల పోరాటాలకు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. తొలి దశలో జనవరి 30న మండల తహసీల్దార్ కార్యాలయాల్లో వినతిపత్రాలు సమర్పించగా, రెండో దశలో ఫిబ్రవరి 13న జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట ధర్నాలు విజయ వంతంగా నిర్వహించినట్లు తెలిపారు. మూడో దశగా ఫిబ్రవరి 25న విజయవాడలోని



ధర్నా చౌక్ వద్ద "ఛలో విజయవాడ" కార్యక్రమాన్ని భారీగా నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కాపురం జిల్లాకు చెందిన ఉపాధ్యాయులు, ఎస్‌టియూ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. దేశా నాయక్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, గౌరవాధ్యక్షులు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వం హామీలను తక్షణం అమలు చేయకపోతే పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని ఎస్‌టీయూ నేతలు హెచ్చరించారు.

# ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది వేతనాలు పెంచాలి

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మారుమూల గిరిజన గూడెంలో నుంచి సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు రోగులను తీసుకెళు తున్న ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది వేతనాలను పెంచాలని ఈఎంటిలు మోహన్ కృష్ణ, మారుతి కుమార్, జనార్ధన్, రాంబాబులు కోరారు. సోమవారం సున్నిపెంటలో ఐటీడీఏ పిఓ ఆఫీసులో పిఓ శివ ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్ఓ రవిబాబులకు వినతి పత్రంలను అందించారు. ఫీడర్ అంబులెన్స్ సంబంధించిన సమస్యలపై తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2018 నుంచి శ్రీశైల ఐటీడీఏ పరిధిలో మొత్తం 6 ఫీడర్ అంబులెన్సులు పనిచేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గిరిజన గూడెంలలో పనిచేస్తున్నప్పటికీ తమకు అరకర జీతం వస్తున్నట్లు తెలిపారు. ఫీడర్ అంబులెన్స్ గడువు ముగిసినప్పటికీ కొత్త టెండర్ ఇవ్వకుండా గడువు పొడిగిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఉన్న వాహనాలు పాత పడిపోయినట్లు తెలిపారు. గిరిజన గూడెంలలో ఉన్న గర్భవతులను ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లడంలో ఫీడర్ అంబులెన్సులు ప్రధాన పాత్ర పోషిస్తున్నాయి. 104, పెద్ద 108, తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్ వారికి జీతాలు పెంచినట్లు తెలిపారు. తాము కూడా గత కొన్ని ఏళ్ల నుంచి



ఎన్నో సమస్యలను ఎదుర్కొంటూ గిరిజన గుడాల్లో గిరిజనులకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించి జీతాలు పెంచాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నారాయుడు, బాలాజీ నాయక్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీని తిలకించిన నియోజకవర్గ విద్యార్థులు





రేపల్లె, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో పరిపాలన గురించి క్షుణ్ణంగా చర్చించే అసెంబ్లీ ప్రాంతాన్ని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం నియోజకవర్గంలోని ఉల్లి పాలెం,గుళ్లపల్లి,అడవులదీవి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు అసెంబ్లీ సమావేశాలను వీక్షించారు. ఈ సందర్భంగా శాసనసభ స్పీకర్ అయ్యన్న పాత్రుడు మంత్రి అనగాని సత్యప్రసాద్ విద్యార్థులను వారి యోగక్షేమాలు వారు చదువుతున్న విద్యాభ్యాసం గురించి వారిని అడిగి విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు, ఎమ్మెల్యేలు ప్రస్తావిస్తున్న సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.

**మంత్రి అనగానికి విద్యార్థులు కృతజ్ఞతలు**

రాష్ట్ర అసెంబ్లీని తిలకించే అవకాశం కల్పించిన రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని ఆయన సోదరులు శివప్రసాద్ లకు విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలిపారు.



## గ్రీవెన్స్‌కు రెండు అర్జీలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్‌కు రెండు అర్జీలు వచ్చినట్లు తహశీల్ధారు ఏ.వి.ఎస్ శ్రీనివాస్ తెలిపారు. ఒకటి దేవాదాయ శాఖ నుండి, రెండోది మెడిటేషన్ ఫర్ కరెక్షన్స్ కొరకు అర్జీలు అందాయన్నారు. వచ్చిన అర్జీలను పరిశీలించి ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తామని తహశీల్ధారు హామీ ఇచ్చారు. గ్రీవెన్స్‌లో మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఇంకొల్లులో ఇంటర్ పరీక్షలు ప్రశాంతం

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు డి.ఎన్.ఎం జూనియర్ కాలేజీలో ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రశాంతంగా జరిగాయి. తెలుగు, స్యాన్‌స్రీట్, ఉర్ధూ భాషల్లో పరీక్షలు జరిగాయి. ఇంకొల్లు జిల్లా పరిషత్ కళాశాల, ఆదర్శ కాలేజి, డి.ఎన్.ఎం ఎయిడెడ్ కాలేజీ, పూసపాడు డ్రీమ్స్ కాలేజి, జె.పంగులూరు మండలం లో ఎం.ఎస్.ఆర్ జూనియర్ కాలేజీ, బూదవాడ జిల్లా పరిషత్ కళాశాల విద్యార్థులు పరీక్షలు రాశారు. మొత్తం 292 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా 277 మంది పరీక్షలు రాశారు. 15 మంది గైర్హాజరు అయ్యారని ఎగ్జామ్ చీఫ్ జ్యోతి రత్న తెలిపారు. పరీక్షా కేంద్రాన్ని తహశీల్దారు ఏవి ఎస్ శ్రీనివాస్, ఇంకొల్లు సి.ఐ వై.వి రమణయ్య పరిశీలించారు.



## కష్టపడే వారిని పార్టీ గుర్తిస్తుంది

కర్లపాలెం, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడే నాయకులు, కార్యకర్తలను గుర్తించి పదవులను తెలుగుదేశం పార్టీ కట్టబెడుతుందని బాపట్ల పార్లమెంట్ మాజీ ఉపాధ్యక్షులు నక్కల వెంకటస్వామి అన్నారు. బాపట్ల జిల్లా నూతన అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు,ఉపాధ్యక్షులు మద్దాల ముసలయ్య ను మర్యాదపూర్వకంగా కలసి శాలువా, పూలమాలలు,పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి షేక్ బాజి,మాజీ ఎంపీటీసీ డి.ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన: లక్ష్మీ పద్మావతి



చుండూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: వివాహాల వల్ల జరిగే అనర్ధాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు మోదుకూరు సెక్టార్ సూపర్వైజర్ లక్ష్మీ పద్మావతి తెలిపారు. సోమవారం ఏ బి నగర్ అంగన్వాడీ కేంద్రంలో బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాలపై తల్లులకు సూపర్వైజర్ పద్మావతి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. ఈ సమావేశంలో పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు జరగడానికి ముఖ్య కారణం నిరక్షరాస్యతని, సమాజాన్ని ఆవరించిన అభద్రతాభావం ఆడపిల్లలకు శాపంగా మారిందన్నారు. ప్రజలలో అవగాహన పెంచి,భయం పోగొట్టి మహిళలకు, ఆడపిల్లల భద్రతకు భరోసా ఇచ్చేలా ప్రభుత్వం చొరవ తీసుకుంటే తప్ప ఈ బాల్య వివాహాలు అడ్డుకోవడం కష్టంగా ఉందన్నారు. బాల్య వివాహాల వల్ల ఆడపిల్లలు శారీరక,మానసిక ఎదుగుదల దెబ్బతింటుందన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు మహిళలకు బాల్య వివాహాల వల్ల కష్ట నష్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు పావని,సునీత,అనీలా హెల్పర్ మౌనిక,తల్లులు పాల్గొన్నారు.

## దాతకు భక్తుల ఘనంగా సత్కారం



గిద్దలూరు, మేజర్‌న్యూస్ఫ పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమం నరవ రోడ్ కుంట నందు ప్రతి సోమవారం దాతల ఆర్థిక సహాయంతో భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. దాత బోధనపు పెద్ద పిచ్చిరెడ్డి ధర్మపత్ని సుబ్బలక్ష్మి కుటుంబ సభ్యులు పేదలకు భోజనం అందించాలని 6500 నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా దాత బోధనపు పెద్ద పిచ్చిరెడ్డి విశ్రాంత ఉపాధ్యాయులు మాట్లాడుతూ కాశినాయన దగ్గర భోజనం ఏర్పాటు చేయడం అనేది మనకు అదృష్టంగా భావించాలని కోరారు కాశినాయన తిరుగుతున్న సమయంలో ప్రతి దేవాలయం దగ్గర భోజనాలు ఏర్పాటు చేపించేవారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డీ వీరారెడ్డి విశ్రాంత లెక్చరర్ పాలుగుళ్ళ కాశిరెడ్డి విశ్రాంత సూపర్డెంట్ ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బియస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ గిద్దలూరు వారు రెడ్డి మల్లారెడ్డి, విశ్రాంత సర్వేయర్ కాశినాయన ప్రథమ శిష్యురాలు ముక్కంటి నరసమ్మ, చిల్లర దుకాణం లక్ష్మీదేవమ్మ, గంగంపల్లి ఆదినారాయణ రెడ్డి, సూరా రంగస్వామి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## దిండి బీచ్ రోడ్డు పనులు పరిశీలించిన అనగాని శివప్రసాద్



నిజాంపట్నం, మేజర్ న్యూస్ : మండలంలోని దిండి పంచాయతీ పరిధిలోని పరిశావారి పాలెం సముద్ర బీచ్‌కు నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను టీడీపీ నేత అనగాని శివప్రసాద్ సోమవారం పరిశీలించారు. పనుల్లో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణ పనులు చేపట్టి ఆలస్యం కాకుండా వేగవంతంగా పూర్తి చేసి పర్యాటకులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. మంత్రి అనగాని సత్యప్రసాద్ చొరవతో దిండి పరిశావారిపాలెం సముద్ర బీచ్ ప్రాంతం పర్యాటకంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. దానిలో భాగంగానే ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయన వెంట రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌చార్జి దేవగిరి రవి, ఐటీడీపీ నిజాంపట్నం మండల అధ్యక్షుడు పరిశా నాగ కిషోర్, టీడీపీ సీనియర్ నాయకులు నల్లపాటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ పరీక్షలు సోమవారం ప్రశాం తంగా జరిగాయి. ఈ కళాశాల తోపాటు వీరేపల్లి మోడల్ స్కూల్, కరేడు కేజీబీవీ విద్యా ర్థులు ఉలవపాడు కేంద్రంలో పరీక్షలు జరిగాయి. ఈ మూడు కళాశాలలకు చెందిన 218 మందికి 8 మంది గైర్హాజరైనట్లు ఉలవపాడు చీఫ్ సూపరింటెండెంట్ జి.గోపిచంద్ ప్రకాష్ తెలిపారు.



## రిసెప్షన్‌లో ఎమ్మెల్యే ముత్తుముల, ఎరిక్షన్‌బాబు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా దోర్నాల పట్టణం వాస్తవ్యులు బొచ్చు విజయభాస్కర్ రెడ్డి, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె చి.ల సౌ.లక్ష్మి నిర్మల, చి.విఘ్నేశ్వర రెడ్డిల వివాహ రిసెప్షన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ శుభసందర్భంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, అలాగే ఎర్రగుండపాలెం టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఏరిక్షన్ బాబు వధూవరుల స్వగృహానికి విచ్చేసి నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. వివాహ వేడుకలో డాక్టర్ చిట్యాల వెకటేశ్వర రెడ్డి కుటుంబ సభ్యులు, బంధువులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.

## కృష్ణచైతన్యకు జన్మదిన శుభాకాంక్షలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: జగనన్న సైనికుడు,నిత్య కృషీవలుడు, సౌమ్యుడు, ఆపదలో ఉండే వారికి ఆపద్బాంధవుడిలా!ఆదుకునే గిద్దలూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ ఇంచార్జ్ అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్యను వైసిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మోహిద్దీన్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వైసిపి నేత సయ్యద్ గౌస్ మోహిద్దీన్ మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు వారసత్వాన్ని,రాజకీయ చతురత, చాణిక్యతను అందిపుచ్చుకున్న అన్నా కృష్ణ చైతన్య తండ్రి లాగే నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు.

## హేతువాద ఉద్యమానికి హరిబాబు సేవలు మరువలేనివి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు ప్రాంతంలో హేతువాద ఉద్యమానికి తూమాటి హరిబాబు సేవలు మరువలేనివని భారత హేతువాద సంఘం ట్రెజరర్ షేక్ బాబు కొనియాడారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ హరిబాబు గత 30 సంవత్సరాలుగా హేతువాద మానవవాద కార్యకలాపాల్లో పాల్గొంటూ ఉద్యమాన్ని ముందుకు తీసుకు వెళ్ళారన్నారు. సమావేశానికి భారత హేతువాద సంఘం అధ్యక్షులు మేడూరి సత్యనారా యణ ఆధ్యక్షత వహించారు. తూమాటి హరిబాబు గత 30 సంవత్స రాలుగా హేతువాది పత్రిక పాఠకులనీ, పత్రిక పోస్టింగ్ పనుల్లో చురుగ్గా పాల్గొని సహకరించారన్నారు. విషయ అవగాహన కోసం తపించే వార న్నారు. హరిబాబు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇంకొల్లు పాఠశాల అభివృద్ధి కమటీకి అధ్యక్షులు గా పని చేసి, పాఠశాల అభివృద్ధి లో భాగస్వా ములు అయ్యారన్నారు. సభలో ఏ.పి.హేతువాద సంఘ పూర్వ ప్రధాన కార్యదర్శి షేక్ దరియావలి, బాపట్ల జిల్లా హేతువాద సంఘ ప్రధాన కార్య దర్శి కాకి రాజశేఖర్, జి.సంగీతరావు, దారా అబ్రహాం లింకన్, నార్నె సింగయ్య, పెంటేల రాజా, రావి సుబుద్ధి తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## పదిలో మంచి ఫలితాలు సాధించాలి



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: రానున్న పదో తరగతి పరీక్షలలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఇంకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోగినేని బాలకృష్ణ కోరారు. పదో తరగతి విద్యార్థుల సరస్వతి పూజా కార్యక్రమం పాఠశాల ఆవరణలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పది పరీక్షల నియమ నిబంధనలు, విద్యార్థులు అవలంబించాల్సిన సూచనలు, సలహాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఆటపాటలతో ఆడిపాడి అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల

# వెలిగొండ వైపు సీఎం అడుగులు

# ఎండిన నేలల్లో ఆశల ప్రవాహం



**సూర్యప్రతినిధి, ఒంగోలు**

ముఖ్యమంత్రి ఈనెల 25న జిల్లాలో పర్యటించనుండటం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో చర్చనీయాంశమైంది. మార్కాపురం సమీపంలోని వెలిగొండ ప్రాజెక్టును ప్రత్యక్షంగా సందర్శించనున్న సీఎం, ప్రాజెక్టు పురోగతిని సమీక్షించి టన్నెల్ పనులను పరిశీలించనున్నారు. అంతేకాదు రూ.456 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన చేయడం ఈ పర్యటనకు ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

### వెలిగొండ ప్రాజెక్టుకు వేగం

వెలిగొండ ప్రాజెక్ట్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యమైన నీటిపారుదల యోజనల్లో ఒకటి. కృష్ణా నది జలాలను రాయలసీమ, ప్రకాశం జిల్లాల పొలాలకు చేర్చడం దీని ముఖ్య లక్ష్యం. ముఖ్యంగా ఎండలతో ఇబ్బంది పడుతున్న రైతులకు ఇది జీవనాడిగా భావిస్తున్నారు. టన్నెల్ నిర్మాణం ఈ ప్రాజెక్ట్‌లో అత్యంత కీలక దశ. సీఎం స్వయంగా టన్నెల్ పనులను పరిశీలించనుండటం ద్వారా అధికార యంత్రాంగానికి స్పష్టమైన సందేశం వెళ్లనుంది.

### రూ.456 కోట్ల ఫీడర్ కాలువ లైనింగ్

ఫీడర్ కాలువల లైనింగ్ ద్వారా నీటి వృథాను తగ్గించి, నీరు చివరి ఎకరానికి చేరేలా చేయడం లక్ష్యం. కాలువల్లో లీకేజీలు, జారిపోవడం వంటి సమస్యలు తగ్గి సాగునీటి సామర్థ్యం పెరుగుతుంది. రూ.456 కోట్లతో చేపట్టే ఈ పనులు పూర్తయితే వేలాది ఎకరాలకు ప్రయోజనం చేకూరనుంది. వ్యవసాయ ఉత్పాదకత పెరిగి రైతుల ఆదాయం మెరుగవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

### రైతుల్లో ఆశలు.. రాజకీయంగా ప్రాధాన్యం

సీఎం పర్యటనతో మార్కాపురం, పరిసర ప్రాంతాల్లో ఉత్సాహ వాతావరణం నెలకొంది. సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రాజెక్ట్ పూర్తి దిశగా ముందుకు సాగుతుందన్న ఆశ రైతుల్లో కనిపిస్తోంది. మరోవైపు, ప్రభుత్వం అభివృద్ధి, సాగునీటి విస్తరణపై కట్టుబడి ఉందని చాటేందుకు ఈ పర్యటన రాజకీయంగా కూడా కీలకంగా భావిస్తున్నారు.

### పరిపాలనా సమీక్షలు, భవిష్యత్ దిశ

పర్యటన సందర్భంగా జిల్లా అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించే అవకాశం ఉంది. పనుల గడువులు, నిధుల వినియోగం, మిగిలిన అడ్డంకులపై సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇవ్వనున్నట్లు సమాచారం. వెలిగొండ పూర్తి స్థాయిలో పనిచేయడం ప్రారంభిస్తే దక్షిణ ఆంధ్రప్రదేశ్ సాగునీటి దృశ్యాన్ని మార్చే ప్రాజెక్ట్‌గా నిలుస్తుందని విశ్లేషకుల అభిప్రాయం. ఈ పర్యటన కేవలం శంకుస్థాపన కార్యక్రమం మాత్రమే కాదు; సాగునీటి రంగంలో ప్రభుత్వం వేగం పెంచుతున్న దానికి సంకేతం. వెలిగొండకు వేగం పెరిగితే రైతు బాటలో నూతన ఆశల ప్రవాహం మొదలవుతుందనే నమ్మకం ప్రజల్లో వ్యక్తమవుతోంది.

### అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్‌తో పటిష్ట భద్రత

మార్కాపురం జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బహిరంగ సభకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్న నేపథ్యంలో మార్కాపురం పట్టణంలోని మార్కాపురం- తర్లుపాడు రోడ్డులో సాయి బాలాజీ పాఠశాల ఎదుట ముఖ్యమంత్రి బహిరంగ సభకు సంబంధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఎస్‌జీ అదనపు ఎస్పీ ఎస్‌వి రమణ ఇతర అధికారులు కలిసి అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్ నిర్వహించి సమీక్షించారు.

ముఖ్యమంత్రి హెలికాప్టర్ దిగే హెలీప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించి, అక్కడ జరుగుతున్న భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. అదేవిధంగా సీఎం కాన్వాయ్ రూట్‌ను పరిశీలించి బందోబస్తు, భద్రతా చర్యలపై అధికారులకు



పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రతి శాఖకు కేటాయించిన విధులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమర్థవంతంగా నిర్వర్తించాలని కలెక్టర్ సూచించారు. హెలిప్యాడ్ ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టడంతో పాటు, సభా ప్రాంగణంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరుల వాహనాలకు వేర్వేరు పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీసు అధికారులకు ఆదేశించారు.

అనంతరం ఈనెల 25వ తేదీన దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గంటావానిపల్లిలోని ముందస్తు భద్రతా ఏర్పాట్లను అధికారులు పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం,వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు.

అనంతరం దోర్నాల మండలంలోని సొరంగాల నుంచి సాగర్ జలాశయానికి నీటిని తరలించే ఫీడర్ కెనాల్ శంకుస్థాపన కార్యక్రమం జరగనున్న నేపథ్యంలో గంటావానిపల్లిలోని ముందస్తు భద్రతా ఏర్పాట్లను జిల్లా అధికారులు పరిశీలించారు. హెలిప్యాడ్ ప్రదేశం, చుట్టూ బారిగేట్లు ఏర్పాట్లు, వీఐపీల వాహనాల రాక, పార్కింగ్ ఏరియా మరియు చుట్టు ఉన్న ప్రాంతములను క్షుణ్ణంగా పరిశీలించి అక్కడ జరుగుతున్న అన్ని ఏర్పాట్లను సమీక్షించారు. ఇంకా తీసుకోవాల్సిన ప్రత్యేక చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను సమగ్రంగా పరిశీలించి, తగిన చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ సూచించారు.

## దివ్యాంగులకు బాసటగా మంత్రి గొట్టిపాటి

### దివ్యాంగులకు 35 మందికి ట్రైస్కూటీలు పంపిణీ



పంగులూరు, మేజర్‌న్యూస్: దివ్యాంగుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని ముప్పవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో దివ్యాంగులకు ట్రై స్కూటీల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. దివ్యాంగులకు 35 ట్రై స్కూటీలను మంత్రి గొట్టిపాటి రవికుమార్ పంపిణీ చేశారు. దివ్యాంగులందర్నీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఉచితంగా ట్రై స్కూటీలను అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు దివ్యాంగులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం దివ్యాంగుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. అధికారంలోకి రాగానే దివ్యాంగులకు పింఛన్ ను రూ.6 వేలకు పెంచామని తెలిపారు. ఇప్పటి వరకు నియోజకవర్గంలో దివ్యాంగులకు 167 ట్రై స్కూటీలు పంపిణీ చేశామని తెలిపారు. దాతలు, స్వచ్ఛంద సంస్థల ఆర్థికసాయంతో ట్రై స్కూటీలు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు రావూరి రమేష్, నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, బత్తుల వెంకట్రావు, ఓబుల్ రెడ్డి, గొట్టిపాటి కాజా స్వామి, గుడిబండ్ల చిన్నఆదిరెడ్డి, వలపర్ల సుబ్బారావు, అమర్తలూరి చిన్న, అల్లం వేని బ్రహ్మానంద స్వామి, గరిమిడి జగన్మోహన్‌రావు, జాగర్లమూడి సుబ్బారావు (జెకెసి), కొమ్మారెడ్డి శ్రీనివాసరెడ్డి, యెనికపాటి శ్రీనివాసరావు, పూనాటి సింగరు, యెనికపాటి కృష్ణమోహన్, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దామచర్లపై అసత్య ఆరోపణలు తగవు

### మీడియాతో ఏఎంసీ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు హెచ్చరిక



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కార్మిక నగర్ ఇల్లు కూల్చివేతకు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదు, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌పై అసత్య ఆరోపణలు చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని ఒంగోలు వ్యవసాయ మార్కెట్ మాజీ ఛైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు హెచ్చరించారు. టిడిపి నేతలకు భూ ఆక్రమణలు, కూల్చివేతలకు ఎక్కడా, ఎలాంటి సంబంధం లేదని సోమవారం ఒంగోలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరణ ఇచ్చారు. 40 సంవత్సరాలు చరిత్ర ఉన్న రైతు వారి భూమిని కొంతమంది భూ ఆక్రమణకు పాల్పడ్డారని, వారికి కొమ్ము కాస్తు వైసీపీ నేతలు తెలుగుదేశం పార్టీ నేతలపై స్థానిక శాసనసభ్యులపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారన్నారు. సర్వే నంబర్ 186 సర్వే నంబర్లు 1907లోనే తయారైన ఆర్‌ఎస్ఆర్ రిజిస్టర్లలో రైతులకు సంబంధించిన భూమిగా నమోదయ్యిందని అన్నారు. కానీ కొంత మంది భూ ఆక్రమణ దారులు 2009లో ఆక్రమించుకొని ఇల్లు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ స్థలాలకు తెలుగుదేశం పార్టీకి ఎలాంటి సంబంధం లేదని, కానీ వైసీపీ నేతలు వారికి పనిలేక పార్టీపై నాయకులపై బురద జల్లేందుకు ప్రయత్నం చేస్తూ కార్మికనగర్ ఇల్లు కూల్చిన వాటిలో తెలుగుదేశం పార్టీకి సంబంధం ఉందని అంటున్నారని, నిజానిజాలు తెలుసు కొని యూట్యూబ్ ఛానల్స్ వార్తలు ప్రచురిస్తే బాగుంటుందని హితవు పలికారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎలాంటి పట్టాలు ఇవ్వలేదని తమకు సంబంధం లేదని వారు లేఖను అందించడం జరిగిందన్నారు. ఇకనైనా వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొటారి నాగేశ్వరరావు, నగర అధ్యక్షులు బండారు మదన్, కార్యదర్శి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



## సమస్యను వెంటనే పరిష్కరించిన డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: అద్దంకి దర్శి ఆర్అండ్‌బి ప్రధాన రహదారిలో ముండ్లమూరు వద్ద చిలకలేరు వాగుపై వర్షాల కారణంగా చప్టా దెబ్బతింది. దీంతో వాహనచోదకుల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాల కారణంగా బ్రిడ్జిపై ఉన్న తారు పూర్తిగా లేచిపోయి గుంతలు ఏర్పడ్డాయి. సమస్యను దర్శి నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ దృష్టికి స్థానికులు తీసుకుపోగా వెంటనే స్పందించి ఆమె సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి మరమ్మతులు చేయాల్సిందిగా కోరారు. చప్టాపై ఏర్పడిన గోతుల్లో కంకర వేసి రోలర్‌తో చదును చేసి తారు వేశారు. సమస్యను తెలిపిన వెంటనే స్పందించిన గొట్టిపాటి లక్ష్మికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# శరవేగంగా చెక్కవారిపాలెం డ్రైనేజీ నిర్మాణం





నిజాంపట్నం, మేజర్‌న్యూస్: గత కొన్ని ఏళ్ల నుండి తీర ప్రాంత గ్రామాల ప్రజలు చిరకాల కోరిక సౌకర్యార్థం కొన్ని నెలలో నెరవేర బోతుంది. మండలములోని చెక్క వారి పాలెం, కొమరవోలు మధ్యలో ఉన్న డ్రైనేజ్ కాల్వ పై వంతెన నిర్మిస్తే తీర ప్రాంత గ్రామాలైన ప్రజ్ఞం, చెక్క వారి పాలెం, కళ్లిపాలెం, కోనఫలం, తదితర గ్రామాల ప్రజల సౌకర్యార్థం, మరియు రైతులకు వారి పండించిన పంటలు ధాన్యం ఇంటికి తీసుకురావడంలో అనువుగా ఉంటుందని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మరియు గ్రామ ప్రజలు మండల కేంద్రంలో ఉన్న కార్యాల యాలలో అనేక పనులపై రావటానికి సమయం, దూరం కలిసి వస్తుందని ఆయా గ్రామ ప్రజలు గత కొన్నేళ్లుగా ప్రజా ప్తినిధులు మరియు అధికారులకు మొరపెట్టుకున్న ఫలితం శూన్యం, ప్రభుత్వాలు మారినా సమస్య సమస్య గానే మిగిలి పోయింది 2024 ఎన్నికలలో రేపల్లె నియోజకవర్గం కూటమి అభ్యర్థి అనగాని సత్యపసాద్ ఎన్నికలలో ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే డ్రైనేజ్ కాలువపై నూతన వంతెన నిర్మిస్తా నని హామీ ఇచ్చారు. ఈ తరుణంలో ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబె ట్టుకున్నారు. రూ 8.30 లక్షల వ్యయ ంతో డ్రైనేజ్ కాలువపై వంతెన నిర్మించి మరి యు వంతెన దగ్గర నుండి రేపల్లె, నిజాంపట్నం కు ప్రధాన రహదారిని కలుపుతూ నూతన రోడ్డును నిర్మింప చేస్తున్నారు. ఈ వంతెన పనులు శరవేగం గా జరుగతున్నాయని వచ్చే ఆగస్టు నాటికి వంతెన పూర్తి అవుతుందని డి ఈ ఈ జి సాంబశివరావు తెలియజేశారు.



## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె మండలంలోని ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలను ఆర్డీవో రేపల్లె ఎన్ రామలక్ష్మి, తహసిల్దార్ మోర్ల శ్రీనివాసరావులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రేపల్లె ప్రభుత్వ జూనియర్ కళాశాల జెఎల్‌బి జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాలకు సంబంధించిన ఏర్పాట్లు, పరీక్షా గదులు, సీసీ కెమెరాలు, తాగునీటి సదుపాయం విద్యార్థులకు కల్పించిన ఇతర సౌకర్యాలను సమగ్రంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా అన్ని అవసరమైన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.



## పిజిఆర్‌ఎస్‌కు రెండు దరఖాస్తులు

చిన్నగంజాం,మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండల రెవెన్యూ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కు రెండు దరఖాస్తులు అందినట్లు తహసిల్దార్ జీవిగుంట ప్రభాకర్ రావు తెలిపారు.సర్వే కొరకు రెండు అర్జీలువచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు.ఈ అర్జీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత సిబ్బందిని ఆదేశించినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్నిశాఖల మండలస్థాయి అధికారులు, రెవెన్యూ కార్యాలయసిబ్బంది, అర్జీదారులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై తల్లులతో అవగాహన: అమృతవాణి



వేమూరు(భట్టిప్రోలు)మేజర్ న్యూస్: బాల్య వివాహాల వల్ల జరిగే అనర్థాలపై తల్లులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు సూపర్వైజర్ అమృతవాణి తెలిపారు.సోమవారం అబ్బనగూడవల్లి అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ అమృతవాణి ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై తల్లులకు అవగాహన సదస్సు జరిగింది.ఈ సమావేశంలో అమృత వాణి మాట్లాడుతూ బాల్య వివాహరహిత ఆంధ్ర ప్రదేశ్ గా ఆవిష్కృతం కావాలని అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు.బాల్య వివాహాలు లేని సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. బాల్య వివాహాలు యుక్తభారత్ కార్యక్రమాలపై వంద రోజుల ప్రచార కార్యక్రమాలు ఐసిడిఎస్ ఆధ్వర్యంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహిస్తున్నా మన్నారు.కిశోర బాలికలపై అంగన్వాడీ కార్యకర్తలు దృష్టి సారించాలని మహిళా పోలీస్ సేవలను వినియోగించుకోవాలన్నారు. బాల్య వివాహాలు జరపటం చట్ట రీత్యా నేరమన్నారు.బాలికలకు చిన్న వయసులోనే వివాహాలు జరిపితే మానసిక ఎదుగుదల లోపించి అనారోగ్య సమస్యలు వస్తా యన్నారు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగని, ఆడపిల్లలను చదివించడం వలన భవిష్యత్తులో తన కాళ్ళ మీద వారు నిలబడతారన్నారు. అంగన్వాడీ కార్యకర్తలు,తల్లులు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

బల్లికురవ, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నేటి నుండి ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో కొనసాగాయి. విద్యార్థులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పరీక్షల చీఫ్ సుధాకరరావు తెలియజేశారు. అదేవిధంగా వైద్య ఆరోగ్య సిబ్బంది కూడా పరీక్ష ప్రారంభం నుండి,ముగింపు వరకు అందుబాటులో ఉండే విధంగా ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.ఎస్సై వై.నాగరాజు పరీక్ష కేంద్రాన్ని పరిశీలించారు. కళాశాలలో ఏర్పాటుచేసిన అన్ని రూములను తిరిగి చూసి,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాల గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. కళాశాలలో ఏర్పాటుచేసిన వీడియో కెమెరా ద్వారా పరీక్షలు కొనసాగుతున్న అన్ని రూములలో విద్యార్థులు పరీక్షల రాస్తున్న విధానాన్ని పరిశీలించారు. కళాశాలలో కొనసాగుతున్న ఏర్పాట్ల గురించి ప్రిన్సిపాల్ సుధాకర్ రావు ఎస్సై నాగరాజుకు వివరించారు. తొలి రోజున పూర్తిస్థాయిలో విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. తొలి రోజు పరీక్షలకు వందమంది హాజరు కావాల్సి ఉండగా 87 మంది మాత్రమే హాజరయ్యారు. 13 మంది పరీక్షలకు గైర్హాజర్ అయినట్లు చీఫ్ సుధాకర్ రావు తెలియజేశారు.





## న్యాయ సేవ వ్యవస్థపై అవగాహన

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల మండల పరిధిలోని న్యాయ సేవ సాధికార సంస్థ- బాపట్ల వారి ఆధ్వర్యంలో సోమవారం కొత్తపాలెం స్కూల్ నందు న్యాయవ్యవస్థ వివిధ రకాల చట్టాల గురించి బాల్యవివాహాలు, లింగ వివక్షత మరియు గుడ్ టచ్ బాడ్ టచ్ విషయాలపై అవగాహన కలిగించడం జరిగింది. పానల్ అడ్వకేట్ కిరణ్ కుమార్, పారా లీగల్ వాలంటీర్స్ పఠాన్ మహమ్మద్ ఖాన్, రాజా రావు హెచ్‌ఎం మేడం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రిలే నిరాహారదీక్షకు వినతిపత్రం అందజేత



రేపల్లె, మేజర్‌న్యూస్: అంగన్వాడీలకు వేతనాలు పెంచాలని,ఇతర సమస్యలు పరిష్కరించాలని ఫిబ్రవరి 24,25 తేదీలో రేపల్లె ప్రాజెక్టు వద్ద రిలేదీక్షలు చేపడుతున్నామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కే.ఝాన్సీ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు డిమాండ్స్ తెలియపరుస్తూ శనివారం రేపల్లె ప్రాజెక్ట్ కార్యాలయంలో ఐసిడిఎస్ కార్యా లయ సిబ్బందికి వినతిపత్రశీ అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ మాట్లాడుతూ ధరలు పెరుగుతున్న వేతనాలు పెరకపోవడంతో తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు పడుతున్నాము, 5సంవత్సరాల నుండి ఒక్కపైసా కూడా వేతనం పెంచలేదని పెరుగుతున్న ధరలకు అనుగు ణంగా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన వారికి గ్రాడ్యుటి ఇస్తామన్న హామీ ని అమలుచేయాలని 42 రోజులు పోరాటం చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ గత ప్రభుత్వం ఇచ్చిన మినిట్స్ కాపీ హామీలు ఈ ప్రభుత్వం అమలుచేస్తామని మాట ఇచ్చి 2 సంవత్సరములు దాటిందని ఇప్పటివరకు వేత నాలపై మాట్లాడకపోవడం చాలా విచారకరమని అన్నారు.పనిభారం పెరిగింది,నిత్యవసర ధరలు పెరిగాయి,చాలీ చాలని వేతనాలతో అంగన్వాడీలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి వేతనాలు పెంచాలని అన్నారు ఈనెల 24,25 తేదీలలో ప్రాజెక్టు కార్యాలయాల వద్ద రిలేదీక్షలు చేస్తున్నట్లు మార్చి 2తేదీ అంగన్వాడి యూనియన్ గా విజయ వాడలో మహా ధర్నా చేపడుతున్నట్లు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు రేపల్లె ప్రాజెక్ట్ కార్యదర్శి నిర్మలజ్యోతి,నాయకులు ఎన్.కృష్ణకుమారి, డి.జ్యోతి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్ట్ గౌరవా ధ్యక్షులు సిహెచ్.మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.



## నూతన కమిటీ ప్రమాణస్వీకారం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు సోమవారం ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పార్లమెంటు నూతన కార్యాలయ శంఖుస్థాపన, నూతన కమిటీ ప్రమాణస్వీకారం కార్యక్రమాలకు విచ్చేసిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలు, అభిమానులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు సహకరించిన జిల్లా కార్యవర్గానికి ధన్యవాదాలు తెలుపుతూ, పార్టీ పటిష్టతకు కృషి చేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు గా 2వ సారి ఎన్నికై, నిన్న ప్రమాణ స్వీకారం చేసిన సలగల రాజశేఖర్ బాబు ఉపాధ్యక్షులుగా అల్లం గోపీ కృష్ణ, మద్దాలి ముసలయ్య, కార్యదర్శి గా ప్రమాణ స్వీకారం చేసిన ఫరీద్ కు బుధవారం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్, కర్లపాలెం మండల టిడిపి పార్టీ మాజీ అధ్యక్షుడు, క్లస్టర్ ఇంచార్జ్ నక్కల వెంకటస్వామి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు జిట్టా శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ, కర్లపాలెం టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ ఘనంగా సత్కరించారు. భవిష్య త్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భంగా వారు కోరుకున్నారు. పదవికి వన్నె తీసుకుని రావాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ ప్రసాద్ రెడ్డి తదితరులు ఉన్నారు.



## చిట్టెమ్మ కుటుంబానికి సాయం

కర్లపాలెం, మేజర్ న్యూస్.కర్లపాలెం మండలం పేరలి మల్లెల వారి పాలెం కు చెందిన మల్లెల చిట్టెమ్మ అనారోగ్యంతో బాధపడుతూ ఈరోజు మరణించారు. పేరలి నరసయ్య& తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ బాలకృష్ణ మూర్తి సహకారంతో మట్టి ఖర్చులు నిమిత్తం మాజీ సర్పంచ్ ,మాజీ ఎంపీటీసీ గొర్రుముచ్చు మీరయ్య విద్యా కమిటీ చైర్మన్ దాసరి రత్నరాజు మిక్కిలి రవిచేతులు మీదుగా 5000 రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు

## ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు



మార్టూరు, మేజర్ న్యూస్: మార్టూరులో సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్సై సైదా పరీక్షా కేంద్రాల ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్‌ఐ సైదా మాట్లాడుతూ పరీక్షా కేంద్రాలు గవర్నమెంట్ కాలేజీ శ్రీహర్షిని కాలేజీలలో ఏర్పాటు చేసినట్లు ఆ పరిసరాలలో జిరాక్స్ సెంటర్ లకు అనుమతులు లేవని పరీక్షా కేంద్రాల వద్ద బయట వ్యక్తులు ఎవరు ఉండరాదని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతరం ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## విద్యార్థులు అటవీ రాయబారులై వెలుగొందాలి

బాపట్ల మేజర్‌న్యూస్ : వ్యవసాయ విద్యార్థులు స్థిరమైన లక్ష్యాన్ని నిర్దేశించుకొని నిబద్ధతతో సాగితే వ్యవసాయ అటవీ రాయబారులుగా వెలుగొందుతారని, ఐ.సి.ఏ.ఆర్. సి.ఏ.ఎఫ్.ఆర్.ఐ. డైరెక్టర్ డా. ఏ.అరుణాచలం అన్నారు. సోమవారం బాపట్ల వ్యవసాయ కళాశాలలో స్థిరత్వం కోసం వ్యవసాయ అభివృద్ధిని ప్రోత్సహించే అడవుల పెంపకం అంశంపై పి.జి, పి.హెచ్.డి. విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ అర్బన్, రూరల్ ప్రాంతాల్లోని అటవీ రహిత ప్రదేశాలలో చెట్లను పెంచడం ద్వారా 33% అటవీ విస్తీర్ణతను పెంపొందించవచ్చున్నారు. అటవీ సంరక్ష కు సంబంధించిన రోగ నిర్ధారణ, అడవుల పెంపక రూపకల్పన విధానం మన దేశంలో అనుసరించబడుతుందని, ప్రపంచ వృక్ష గణాంకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డీన్ పి ప్రసన్న రాణి, ఢిల్లీ విశ్వ విద్యాలయ వృక్షశాస్త్ర నిపుణులు డా.కె.ఎస్.రావు, డీన్ అఫ్ పి.జి. స్టడీస్ డా. ఏ.వి.రమణ, సేద్య విభాగ ప్రొఫెసర్ డా.కె.శ్రీనివాస రావు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జీవితంలో యోగాను దినచర్యగా పాటించాలి

కర్లపాలెం, మేజర్‌న్యూస్: యోగాను ప్రతి ఒక్కరు జీవితంలో ఒక దినచర్యగా అలవాటు చేసుకోవాలని పేరలి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ సిద్ధార్థ అన్నారు.కర్లపాలెం మండలం శీలంవారిపాలెం గ్రామంలో పేరలి ప్రభుత్వ ఆయుర్వేద వైద్య శాల, ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం నిర్వహించారు.ఈ శిబిరంలో వైద్యాధికారి సిద్ధార్థ వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు అందజేశారు .ప్రజల జీవన శైలి, వేసవి కాలం లో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలు, ఆయుర్వేద మందులు వాడకం లో ప్రజలలో ఉన్న అపోహలు తెలియజేస్తూ ఆయుర్వేద మందులతో పాటుగా సమతుల్య ఆహారం తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్య శాల సిబ్బంది రమేష్ ,పి టి ఎస్ సుబ్బారావు, ఆశా కార్యకర్తలు ఉదయ లక్ష్మి, శారద తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలుకు బియ్యం సాయం




కర్లపాలెం, మేజర్‌న్యూస్: శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ ఫౌండేషన్ బాపట్ల ఆధ్వర్యంలో, సోమవారంలో భాగంగా కర్లపాలెం శివాలయం రోడ్డులో నివసిస్తున్న ఓ వృద్ధురాలికి పది కేజీల బియ్యం ఫౌండేషన్ అధ్యక్షులు పెనుమెత్స శివాజీ రాజు అందజేసినారు. ఈ సందర్భంగా శివాజీ రాజు మాట్లాడు తూ మా వంతు సహాయంగా బియ్యము, దుప్పట్లు ,నిత్యవసర సరుకులు , అనారోగ్యంగా ఉన్నవారికి ఆర్థిక చేయూత అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంతెన పృథ్వీరాజు, పెనుమెత్స మల్లికార్జున రాజు,వానపాల వాసురాజు, పెనుమత్స దేవేంద్ర రాజు, పెనుమెత్స చిన్న చిన్న తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు సబ్జెక్టు పరీక్ష నిర్వహించారు. కెజిబివి పరీక్షా కేంద్రం నందు కెజిబివి విద్యార్థులు మండలంలోని శీలంవారిపల్లె కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల మరియు సిఎస్ పురం రత్నం జూనియర్ కళాశాలలకు చెందిన మొత్తం 140మంది విద్యార్థులకు గాను 126 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరెండెంట్ జి.రమణయ్య, డిపార్ట్మెంట్ అధికారి డి.బ్రహ్మయ్య తెలిపారు. ఈసందర్భంగా పరీక్షా కేంద్రాన్ని సమగ్రశిక్ష జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనిల్ కుమార్ సందర్శించి పరీక్షల నిర్వాహణ ఏర్పాట్లను పరిశీలించారు.

# ఘనంగా సంత్ గాడ్గే బాబా 150వ జయంతి



చీరాల, మేజర్‌న్యూస్ : కుల వివక్ష, సామాజిక దురాచారాలను వ్యతిరేకిస్తూ రజకులకు జరిగిన అన్యాయాలపై ప్రశ్నించడంలో సంత్ గాడ్గే బాబా ఎప్పుడూ ముందుండేవాడని ఆలిండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్ బి పరంజ్యోతి కొనియాడారు. సోమవారం స్థానిక ఏఐ బీఎస్పీ కార్యాలయంలో ఆ పార్టీ ఆధ్వర్యాన సంత్ గాడ్గే బాబా 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పరంజ్యోతి మాట్లాడుతూ సంత్ గాడ్గే బాబా ప్రజా సేవకుడే కాకుండా గొప్ప సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే అనుచరుడని తెలిపారు. తానే స్వయంగా చీపురుపట్టి గ్రామాలను శుభ్రం చేస్తూ ప్రజలను సమీకరించి , కులవివక్ష సమాజక దురాచారాలను వ్యతిరేకిస్తూ బోధనలు చేసేవాడన్నారు. విద్యను ప్రోత్సహించటానికి విరాళాలు సేకరించి పాఠశాలలు , హాస్టళ్లు నిర్మించాడని కొనియాడారు . గాడ్గే బాబా సామాజిక ఉద్యమానికి డా . బాబా సాహెబ్ అంబేద్కర్ మద్దతు ఇచ్చి ఇద్దరు కలసి పనిచేశారన్నారు .రజకులకు జరిగిన అన్యాయాలపై పోరాడిన సంత్ గాడ్గే బాబాను అనుసరించాలని , ఈ రాష్ట్రంలో దాదాపు 3 శాతం పైగా ఉన్న రజకులకు ఒక్క మీరా కూడా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. కులవృత్తులు పెట్టుబడి దారుల చేతిలోకి వెళ్లాయని, రైల్వేలు , ఆసుపత్రులు , బస్ లు, స్కూల్స్ , హాస్టల్స్ నుండి వస్తున్న డ్రైక్లీనింగ్ వర్కులను కుల వృత్తి కోల్పోయిన రజకులకు కేటాయించాలని డిమాండ్ చేశారు . ఈ సందర్భంగా మర్చి 8 న అల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో విజయవాడలో జరిగే రాష్ట్ర రజక సమ్మేళనం కరపత్రాన్ని ఆవిష్కరించి జయప్రదం చేయాలని కోరారు . ఈ కార్యక్రమంలో నాయకులు కాటి మార్క్ , డొక్కా జగన్ మోహన్ ,గొర్రెపాటి రవి కుమార్ , యస్. యన్ . భగత్ సింగ్ , డొక్కా దానియేలు , పుల్లయ్య , వెంకయ్య , పౌల్ , వాసు , నాగయ్య ,రామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం




బాపట్ల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్యానికి పూర్వం స్థాపించబడిన బాపట్ల వ్యవసాయ కళాశాల నేటికీ తన విజయ పరంపరను కొనసాగిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడం పూర్వ విద్యార్థులుగా తమకెంతో గర్వకారణంగా ఉందని కళాశాల పూర్వ విద్యార్థి రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ అగ్రికల్చర్ డి.పాపిరెడ్డి అన్నారు. సోమవారం వ్యవసాయ కళాశాలలో 1965 – 69 బ్యాచ్ కి చెందిన పూర్వ విద్యార్థి సంఘం నిర్వహించిన ఆత్మీయ సదస్సులో ఆయన మాట్లాడుతూ డైమండ్ జూబిలీ బ్యాచ్ గా తాము ఈ వేడుకలను ఐదవసారి నిర్వహిస్తున్నామన్నారు. ఈ కళాశాలకు మొట్టమొదటిసారిగా ఒక మహిళ అసోసియేట్ డీన్ కావడాన్ని గర్వకారణంగా భావిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న కళాశాల అసోసియేట్ డీన్ డా. పి. ప్రసూన రాణి కళాశాల దినదినాభివృద్ధిని, పురోగతిని కూలంకషంగా వివరించారు. కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థులు పాత్ర చిరస్మరణీయమైనదని, తాము అభ్యసించిన విద్యకు వారు తీర్చుకునే రుణంగా దీనిని భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఇండియన్ బ్యాంకు, కెనరా బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్, చైర్మన్ ఎమ్.బి. నాగేశ్వర రావు, యూకో బ్యాంక్ చైర్మన్ వై.వేణు గోపాల్ రావు, సీనియర్ మేనేజర్ కె.కోటేశ్వర రావు, పి. వెంకటేశ్వర రావు, మస్తాన్ రెడ్డిలతో 30మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. పాపిరెడ్డి, జి.వెంకయ్య తమ సమ్మేళన లక్ష్యాలను వివరించారు. వీరు కుటుంబ సభ్యులతో పాల్గొనడం ఈ కార్యక్రమ విశేషం. 90 సంవత్సరాల వయసుగల పట్టాభిరామయ్య ఈ ఆత్మీయ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. సందర్భంగా పూర్వ విద్యార్థులకు ఘనంగా సన్మానించారు.

## రెవెన్యూ సమస్యలు పరిష్కరించండి



మార్టూరు, మేజర్‌న్యూస్: అపరిష్కృతంగా ఉన్న రెవెన్యూ సమస్యలను అధికారులు రెండు సంవత్సరాలు గడుస్తున్నా పరిష్కారం చేయ లేదని రైతు సంఘం నాయకులు ఆరోపించారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద సోమవారం నిర్వహించిన ధర్నా సమావేశంలో రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కందిమళ్ల రామ కోటేశ్వరరావు మాట్లాడారు. గత ప్రభుత్వం పంపిణీ చేసిన పాసు పుస్తకాన్ని మార్చి యధాతధంగా తిరిగి పంపిణీ చేసిన కొత్త పాస్ పుస్తకాలతో రెవెన్యూ సమస్యలు పరిష్కారం అవుతాయా అని ఆయన ప్రశ్నించారు. కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కావడం తప్ప సమస్యలు యధాతధంగానే ఉన్నాయని ఆయన విమర్శించారు.అధికారులు చేస్తున్న తప్పిదాలు సవరణ చేసుకోవడం కోసం ప్రజలు పదేపదే చలా నాలు చెల్లించటం భారంగా మారిందని చలానా చెల్లించే విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని భూములను నిషేధిత జాబితాలో ఉంచడం, ఒకరి భూములు మరొకరి పేరుతో ఆన్ లైన్ చేయడం, జాయిం ట్ ఎల్ పి ఎం ల సమస్య, భూముల విస్తీర్ణంలో తప్పులు తదితర సమస్యలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఎన్నిసార్లు అధికారుల దృష్టికి సమస్యలు తీసుకు వెళ్లిన పరిష్కారం కావడం లేదని ఆరోపించారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయంలో ఆర్డిఓ గ్లోరియా కు సమస్యల పట్ల రైతు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి వీరవల్లి కృష్ణమూర్తి, బి సూరిబాబు, వై. రాంబాబు, గోనుగుంట్ల మోహన్రావు, నాగబోయిన సాంబయ్య, పెంట్యాల హనుమంతరావు, సాదినేని అంకమ్మ చౌదరి, దూళిపాళ్ల శ్రీనివాసరావు స్థానిక రైతులు పాల్గొన్నారు.

## వల్లూరమ్మ దేవస్థానంలో దుకాణాలకు బహిరంగ వేలం

టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేస్తున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు సోమవారం పలు దుకాణాలకు వేలం పాట నిర్వహించినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధి కార్యదర్శి బి.రమేష్ తెలిపారు. ఈ వేలం పాటలో కొబ్బరి చిప్పలు పోగు చేసుకునే హక్కు ద్వారా రూ.8,21,000లు, తలనీలాలు పోగు చేసుకున్నట్లు ద్వారా రూ.1,86,000లు, దుకాణాలు ద్వారా రూ.12,26,000 ఆదాయం వచ్చినట్లు దేవాలయ ఈవో రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ, ధర్మాదాయ శాఖ అధికారి సిహెచ్ వేణుగోపాలరావు, దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ బొజ్జ శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి సభ్యులు సుమన్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుతున్న ఉపాధ్యాయుడు

దర్శి, మేజర్‌న్యూస్: విద్యార్థులు పౌష్టికంగా మానసికంగా ఎదిగేందుకు తమ సొంత నిధులను హెచ్చించి పాఠశాలలోని విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నాడు. మండలంలోని శామంతపూడి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పసుపులేటి రవికుమార్ తన సొంత నిధులను వెచ్చించి విద్యార్థులు మానసికంగా పౌష్టికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాడు. నిత్యం పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు పౌష్టికాహార అందిస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల చేత శభాష్ అనిపించుకుంటున్నారు. ప్రస్తుతం వేసవి సమీపిస్తున్న దృష్ట్యా విద్యార్థులకు పుచ్చకాయలను అందించారు అంతేకాకుండా విద్యార్థులకు ప్రతిరోజు ఏదోక పౌష్టికాహారం ఉపాధ్యాయుల రవికుమార్ అందిస్తూనే ఉన్నారని విద్యార్థులు తల్లిదండ్రులు తెలియజేశారు. ఎండలకు తిరగద్దని వడదెబ్బకు గురికావద్దని వడదెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు కూడా రవి తెలియజేస్తున్నారు.




## టిడిపి నేత మన్నేపల్లి కార్తీక్ దాతృత్వం అభినందనీయం: ఎస్ఐ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: చిన్నారి వైద్యఖర్చులకు మన్నేపల్లి కార్తీక్ చేయూత అభినందనీయమని స్థానిక యస్ఐ యం.వెంకటేశ్వరనాయక్ అన్నారు. సోమవారం పామూరుకు చెందిన చిన్నారి పునర్విక శరీరం పెరగకుండా ఉండి వైద్యులను సంప్రదించగా పెద్దమొత్తంలో ఖర్చవుతున్నట్లు తెలపడంతో చిన్నారికి వైద్యఖర్చులకు తగినంత ఆర్థికస్థోమత లేకపోవడంతో సోమవారం సిఎస్‌పురం పట్టణంలో పలువురు యువకులు ర్యాలీగా షాపులు,పలువురు నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా సిఎస్ పురం పంచాయతీ వార్డుమెంబర్, టిడిపి యువనేత మన్నేపల్లి కార్తీక్ సహృదయంతో చిన్నారి పునర్విక వైద్యఖర్చులకు 5వేల రూపాయలు నగదును స్థానిక యస్ఐ వెంకటేశ్వరనాయక్ చేతులమీదుగా ఇచ్చారు. ఈ సందర్భంగా మానవత్వంతో చిన్నారికి ఆర్థిక సహకారం అందించిన కార్తీక్ దాతృత్వం అభినందనీయమని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో యస్ఐ వెంకటేశ్వరనాయక్, మన్నేపల్లి కార్తీక్, బోయిన రాయుడు, పీరయ్య తదితరులు ఉన్నారు.

# చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి: ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి, మేజర్‌న్యూస్: ఈ నెల 25న మార్కాపురంలో జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బహిరంగ సభలో టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో సోమవారం టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ ఆశాజ్యోతి అయిన వెలిగొండ ప్రాజెక్టు ను



సందర్శించేందుకు వస్తున్నారని చెప్పారు .ఈ ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేసేందుకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందన్నారు. ప్రాజెక్టు పూర్తి అయితే మార్కాపురం జిల్లా అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందన్నారు. సీఎం బహిరంగ సభకు కనిగిరి నియోజకవర్గం నుండి వచ్చే వాహనాలు ఉదయం 11 గంటల కల్లా మార్కాపురం చేరుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఎంపిపి డి.ప్రకాశం, మండల పార్టీ అధ్యక్షులు కొండా కృష్ణారెడ్డి, ఎన్టీఆర్ ,పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి తమ్మనేని వెంకటరెడ్డి, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఆర్ శ్రీనివాసులు రెడ్డి, వివిఆర్ మనోహరరావు, షేక్ షరీఫ్, బుల్లా బాలబాబు తదితరులు ఉన్నారు.



## ఉన్నత పాఠశాలను సందర్శించిన ఎంఈఓ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెద్ద పట్టపుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల 100 రోజుల యాక్షన్ ప్లాన్, అమలు జరిగే విధానం, మధ్యాహ్న భోజనం గురించి మండల విద్యాశాఖాధికారి 2 పి.వి.రమణయ్య సోమవారం పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులకు మార్చి 16 నుండి జరిగే పరీక్షల పట్ల, ఆరోగ్య జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ పాఠశాలను దత్తత తీసుకున్న ఎంఈఓ విద్యార్థులందరూ ఉత్తీర్ణత సాధించేందుకు కావలసిన వ్యూహాలు ఉపాధ్యాయులతో కలిసి తయారు చేస్తున్నట్లు తెలిపారు. సి, డి గ్రేడ్ విద్యార్థులు, 100కి 100 శాతం, యం.డి.యం చేయటం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు సలీం బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## ఇన్చార్జిలతో సతమతమవుతున్న కక్షిదారులు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో గత ఎనిమిది నెలల కాలం నుండి ఇన్చార్జీ సబ్ రిజిస్ట్రార్ లతో కార్యాలయానికి వచ్చే కక్షిదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.గత సంవత్సరం మే 31వ తేదీన గంధం రాధాకృష్ణమూర్తి అనే రిజిస్ట్రార్ ఉద్యోగ విరమణ గావించారు.ఆనాటి నుండి నేటి వరకు భట్టిప్రోలు రిజిస్టర్ కార్యాలయం ఇన్చార్జీలతో కునారిల్లుతోంది. సోమవారం మధ్యాహ్నం 12:30 సమయంలో కూడా అధికారులు లేక ఒకే ఒక వ్యక్తితో రిజిస్టర్ కార్యాలయం బోసిపోయింది. కార్యాలయానికి వచ్చే అధికారుల సమయపాలన లేకపోవడంతో సుదూర ప్రాంతాల నుండి పలు పనులపై వస్తున్న ప్రజలు మరియు కక్షిదారులు నానా అవస్థలు పడు



తున్నారు.ఈ కార్యాలయానికి భట్టిప్రోలు మండలం చెరుకుపల్లి నగరం వేమూరు మండలాల లోనే పలువురు కక్షిదారులు రిజిస్ట్రేషన్ పనులపై వస్తూ ఉంటారు.ఇది గమనించి ప్రభుత్వ పెద్దలు,అధికారులు శాశ్వత ప్రాతిపదికన ప్రత్యేక రిజిస్ట్రార్ ను నియమించాలని పలువురు కోరుతున్నారు.

## నూతన బార్లకు నోటిఫికేషన్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాలో మిగిలిపోయిన 5 బార్లకు సోమవారం గెజిట్ నోటిఫికేషన్ బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారి డా. సిహెచ్ నరేష్ కుమార్ విడుదల చేశారు. బాపట్ల మున్సిపాలిటీలో (2) బారు, రేపల్లె మున్సిపాలిటీలో (3) బార్లకు నోటిఫికేషన్ ఇచ్చారు. దీనికి సంబంధించి అప్లికేషన్లు ఆన్లైన్ గాని, స్వయంగా జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి బాపట్ల కార్యాలయంలో గాని, హైబ్రిడ్ మోడ్ లో గాని దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రతి అప్లికేషన్ తో పాటు రూ.5,00,000 అప్లికేషన్ రుసుము, రూ.10,000 ప్రాసెసింగ్ ఫీజు కట్టాలన్నారు. అప్లికేషన్లు సమర్పించవలసిన చివరి తేదీ మార్చి 2వ తారీకు సాయంత్రం 6 గంటల వరకు అని తెలిపారు. మార్చి 4వ తారీఖు ఉదయం 8 గంటలకు జిల్లా కలెక్టర్ సమక్షంలో జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో గల గ్రీవెన్స్ హాలు నందు లాటరీ తీయబడుతుందన్నారు. లాటరీలో బారు వచ్చినవారు వెంటనే 3/6 వంతు లైసెన్స్ ఫీజు కట్టాలని, ఆన్లైన్‌లో అప్లికేషన్లు సమర్పించాల్సిన వారు https://oc.hpfsproject.com వెబ్సైట్లో అప్లికేషన్ సమర్పించాలన్నారు. ప్రతి బారు కేటాయింపునకు కనీసం 4 అప్లికేషన్లు రావలెనని, అప్పుడే లాటరీ తీయబడునన్నారు. లైసెన్స్ ఫీజు, ఇతర వివరములు కొరకు బాపట్ల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి డాక్టర్ సిహెచ్ నరేష్ కుమార్ సెల్ నెంబర్: 63058 95629, బాపట్ల జిల్లా అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ బి వెంకటేశ్వర్లు సెల్ నెంబర్. 9849990288 కు ఫోన్ చేయాలని కోరారు.

## పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో నాయకత్వ లక్షణాలపై శిక్షణ

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కాలేజీలో ఇంజనీరింగ్ విద్యార్థులకు నాయకత్వ లక్షణాలపై ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జన విజ్ఞాన వేదిక వ్యవస్థాపకులు డాక్టర్ వెన్నపూస బ్రహ్మ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు మార్గదర్శనం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వెన్నపూస బ్రహ్మ రెడ్డి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు కేవలం విద్యలోనే కాకుండా నాయకత్వ లక్షణాలను కూడా అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని అన్నారు. మంచి నాయకుడు కావాలంటే స్పష్టమైన ఆలోచన, సమర్థవంతమైన భావ ప్రకటన, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత దృక్పథం వంటి లక్షణాలు కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు మంచి ఉపన్యాసకులుగా తీర్చిదిద్దుకుని, సమాజ సమస్యలపై అవగాహనతో స్పందించే స్థాయికి ఎదగాలని సూచించారు. క్రమశిక్షణ, సమయపాలన, జట్టు భావన, నిర్ణయ సామర్థ్యం, సమస్య పరిష్కార




నైపుణ్యం వంటి లక్షణాలు జీవిత విజయానికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికి తీసుకుని సమాజానికి ఉపయోగపడే నాయకులుగా ఎదగాలని పిలుపునిచ్చారు. కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రస్తుతం విద్యార్థుల్లో నాయకత్వ నైపుణ్యాల అభివృద్ధి అత్యంత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి.కే. మూర్తి, డీన్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్. వీరాంజనేయులు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ సి.వి.సుబ్బారావు, డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఎం.మల్లికార్జున్ రావు, బి.సురేష్ కుమార్, తదితర అధ్యాపక బృందం, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.




## స్వచ్ఛాంధ్ర -స్వర్ణాంధ్ర సైకిళ్ళు పంపిణీ

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రప్రభుత్వం గ్రామాల్లో చెత్తాచెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యాన్ని సాధించడానికి ప్రభుత్వం మండలానికి మంజూరు చేసిన స్వచ్ఛ రిక్షా సైకిళ్లను సోమవారం మండల టిడిపి నాయకులు పంచాయితీల పారిశుద్ధ్య కార్మికులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో స్వచ్ఛఆంధ్ర స్వర్ణాంధ్ర లక్ష్యసాధనకు కృషిచేయాలని గ్రామాలను పరిశుభ్ర స్వచ్ఛగ్రామాలుగా తీర్చిదిద్దాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, యన్.సి.మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, రేనాటి వెంకటేశ్వర్లు, బి.పెదనారాయణ, పి.ఖాజా, భూషణం, మండల పరిషత్ అధికారులు, సచివాలయ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

## నివాసముంటున్న స్థలాలకు పట్టాలు ఇవ్వాలని ధర్నా

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: గత 40 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ మండలంలోని మైనంపాడుకు చెందిన ఎస్టీలు సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనంపాడు గ్రామ పరిధిలో గ్రామానికి పడమర వైపు ఉన్న గొర్లదొంక మార్జిన్లో గత 40 సంవత్సరాలుగా సుమారు 80 కుటుంబాల వారు గుడిసెలు వేసుకొని నివసిస్తున్నామని తమకు ఇంతవరకు ఇంటి స్థలాలు ఇవ్వలేదని వారు తెలిపారు. నివాస యోగ్యమైన ప్రాంతంలో నివాస స్థలాలకు పట్టాలు ఇవ్వాలంటూ వారు ధర్నా నిర్వహించారు. వారికి సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం మద్దతు తెలిపారు. సమాజంలో నిరుపేదలైన ఎస్టీలు (యానాదు) లకు నివాస్య యోగ్య మైన ప్రాంతంలో ఇంటి



స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రామ్ తేజ్‌కు వినతి పత్రాన్ని సమర్పించారు. ఆయన తాసిల్దార్ ఎస్ఎల్ నారాయణ రెడ్డితో ఫోన్లో మాట్లాడారు. దానికి స్పందించిన తహసీల్దార్ బుధవారం తనను కలవాలని ఎస్టీలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కిలారి పెద్దబ్బాయి, జిల్లా కమిటీ సభ్యులు బంకా సుబ్బారావు, వ్యకాసం జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, సీపీఎం నాయకులు తన్నీరు సుబ్బారావు, ఎస్టీలు రాధ, పెంచలయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ కార్మికుల నిరసన ప్రదర్శన

చీమకుర్తి, మేజర్‌న్యూస్: కడప నగరంలో అక్రమంగా తొలగించిన మున్సిపల్ కార్మికులను విధుల్లో తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చీమకుర్తి కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ కడప నగరంలో అక్రమంగా తొలగించిన 7గురు మున్సిపల్ కార్మికులు గత నాలుగు రోజుల నుంచి ఆమరణ దీక్ష చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం సరైనది కాదని కార్మికులతో చర్చించి విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాల్లో మున్సిపల్ కార్మికుల 12వ పిఆర్సి ఏర్పాటు చేసి జీతాలు పెంచాలి,సంక్షేమ పథకాలు అమలు చేయాలని, రిటైర్డ్, అనారోగ్యం, చనిపోయిన వారి స్థానంలో వారి పిల్లలకు ఉద్యోగాలు ఇవ్వాలని, సమ్మె ఒప్పందాలకు జీవో జారీ చేయాలని డిమాండ్స్ మీద ఫిబ్రవరి 24న విజయవాడలో జరుగుతున్న మహా ధర్నా జయప్రదం చేయాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు పాలేటి ఏడుకొండలు, పాటిబండ్ల పద్మ, పిచ్చయ్య, గోవిందు, అరుణ, వెంకటేశ్వర్లు, ఎలీషా కార్మికుల పాల్గొన్నారు.

## ఏఎంసి అభివృద్ధికి ప్రభుదాసు చేసిన సేవలు మరువలేనివి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి ప్రభుదాస్ చేసిన సేవలు మరువలేనివని చైర్మన్ దారం నాగవేణి సుబ్బారావు అన్నారు. ఏ.యం.సి కార్యాలయములో ఔట్ సోర్సింగ్ యార్డు అసిస్టెంట్‌గా పనిచేయుచున్న గర్నెపూడి ప్రభుదాసు పదవీ విరమణ చేయుచున్న సందర్భంగా ఆయ నను ఆయన సతీమణిని చైర్మన్ దారం నాగవేణి, సుబ్బారావు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ గర్నెపూడి ప్రభుదాసు 1997లో ఉద్యోగ విధులలో చేరి 30 సం.ల పాటు మార్కెట్ కమిటీకి



సేవలందించారని అన్నారు. అలాగే వారు పదవీ విరమణ అనంతరం కూడా వారి కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవితాంతం గడపాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి పి.పద్మశేఖర్, సూపర్ వైజర్లు టి.మస్తాన్ రావు, పి.కపిల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## శివారాధన మోక్షానికి సోపానం

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: శివారాధన మోక్షానికి సోపానమని ప్రముఖ ఆధ్యాత్మిక ఉపన్యాసాలు, ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు శ్రీనివాసులు అన్నారు. ఒంగోలు ఇలింద్ర వారి వీధిలో గల శివ మందిరంలో శ్రీ శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ నిర్వహిస్తున్న శివరాత్రి బ్రహ్మోత్సవాల 16 రోజుల పండుగను పురస్కరించుకొని శివసాక్షాత్కారంపై పొన్నూరు ప్రసంగించారు. శివరాత్రి మహోత్సవాలని నాలుగు విధాలుగా నిర్వహించుకోవచ్చని అన్నారు. రోజువారి శివరాత్రి, పక్ష శివరాత్రి, మాస శివరాత్రి, మహాశివరాత్రిగా జరుపుకోవచ్చని వివరించారు. మాఘ మాసంలో బహుళ చతుర్దశి రోజు మహాశివరాత్రిని జరుపుకుంటామని, శివరాత్రి రోజు ఉపవాసం, జాగరణ, శివార్చన శ్రేష్టమైన మని అన్నారు. శివలింగం ఆవిర్భవించిన రోజునే శివరాత్రిగా జరుపుకుంటామని అన్నారు. శివనామం సంచిత, ప్రారబ్ధ, ఆగామిక కర్మలను ధ్వంసం చేస్తుందని వివరించారు. విభూది ధారణ ఐశ్వర్యప్రధమని, రుద్రాక్ష ధారణ మోక్షప్రదమని అన్నారు. గత 56 సంవత్సరాలుగా శివ కళ్యాణాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహిస్తున్న శ్రీశంకర బాలభక్త సమాజం ట్రస్ట్ నిర్వాహ కులను అభినందించారు. ముందుగా ఉపన్యాసకులు పొన్నూరు శ్రీనివాసులు ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో శంకర బాల భక్త సమాజం ట్రస్ట్ అధ్యక్షులు ఇలింద్ర రాంబాబు, సభ్యులు ఇలీంద్ర లక్ష్మీనారాయణ గుప్త, ఇలీంద్ర శ్రీనివాస్, నల్లమల్లి పాండురంగారావు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పారిశ్రామిక రంగంపై అవగాహన




సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: పియంశ్రీ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సిఎస్‌పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పారిశ్రామిక వ్యాపార రంగాలకు ఇండస్ట్రియల్ సందర్శన చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కనిగిరి 132కెవి ఉపవిద్యుత్ కేంద్రం అదేవిధంగా సూపర్ మార్కెట్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు షేక్ ఖాదరున్నిసా బేగం మాట్లాడుతూ విద్యార్థులు అన్నిరంగలపై అవగాహన కలిగి ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పారిశ్రామిక వ్యాపార రంగాల సందర్శన ఉపయోగపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైల్ ఓకేషనల్ ట్రైనర్ యం.రవి, ఎలక్ట్రానిక్స్ ట్రైనర్ పి.మహేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మిట్టమీదిపల్లి మోడల్ స్కూల్‌లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలం పరిధిలోని మిట్టమీదిపల్లి గ్రామంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ మోడల్ స్కూల్లో 2026–2027 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి ప్రవేశాలకు అధికారిక నోటిఫికేషన్ విడుదలైంది అని స్కూల్ ప్రిన్సిపల్ బి.వేణుగోపాల్ తెలిపారు. ఈ నెల ఫిబ్రవరి 23 నుండి మార్చి 31 వరకు మాత్రమే ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మొత్తం 100 సీట్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయని, 2025–26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ప్రమోషన్ అర్హత పొందిన ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరూ దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పరీక్ష ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని ఓసి బిసి విద్యార్థులు దరఖాస్తు ఫీజు 200 రూపాయలు ఎస్సీ ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు ఫీజు 125 రూపాయలు చెల్లించాలని మరిన్ని వివరాలకు సంప్రదించండి 7416438378, 9052460890, 8985056837 నన్ను నెంబర్లకు సంప్రదించాలనీ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని ప్రిన్సిపల్ ప్రకటనలో తెలిపారు.

# కౌలు రైతులందరికీ రైతు పథకాలు వర్తింపజేయాలి

### కలెక్టరేట్ వద్ద ధర్నా, మీకోసంలో నేతలు వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: కౌలు రైతుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం ప్రకాశం భవనం వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి వి. బాలకోటయ్య, రైతు సంఘం జిల్లా కార్యదర్శి , పమిడి వెంకట్రావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కూటమి నాయకులు 65 శాతం వ్యవసాయం కౌలు రైతులే చేస్తున్నారు. ఈ ప్రభుత్వం రెండోసార్లు పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టినప్పటికీ కౌలు రైతులకు మాత్రం ఉపయోగం లేదు అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి కేంద్రం ఇచ్చే 6000తో కలిపి 14000 రాష్ట్ర ప్రభుత్వం వేసుకొని 20,000 ఇస్తామని చెప్పారు. కానీ ఆచరణలో రెండు సంవత్సరాలు గడిచిన ఇంత వరకు ఇవ్వలేదు ఇది పూర్తిగా కౌలు రైతులని మోసం చేయటమే, వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు కార్డులు గాని, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం రుణాలు కాని పంటల బీమా గాని అందటం లేదు. పంటల భీమా ఇవ్వాలి, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు ఇవ్వాలని కౌలు రైతు సంఘం రైతు సంఘంగా




డిమాండ్ చేశారు. అనంతరం కౌలు రైతుల డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని జాయింట్ కలెక్టర్ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం రైతు సంఘం నాయకులు జయంతి బాబు, శ్రీకాంత్, మోజస్‌తో పాటు గ్రామాల నుండి వచ్చిన వారు పాల్గొన్నారు.

# ఎస్ఎన్‌పాడు మాదిగ మాన్యం ఆక్రమించిన ముఠాను అరెస్టు చేయాలి




### కలెక్టరేట్ వద్ద బాధితులు నిరసన, 'మీకోసం'లో జేసికి ఫిర్యాదు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సంతనూతలపాడు మాదిగ మాన్యం ఆక్రమించిన తుంపా కోటిరెడ్డి ముఠాను అరెస్టు చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో నీలం మాట్లాడుతూ సంతనూతలపాడులో మాదిగల మన్యం సర్వే నెంబర్ 306, 306/1 లో సుమారు 19 ఎకరాలలో 17 ఎకరాలు ఆక్రమించుకున్నాడు అన్నారు. ప్రస్తుతం కేవలం బొమ్మల దేవ సహాయం మరో ఇద్దరికి మాత్రమే 75 సెంట్లు చొప్పున మాదిగ మాన్యం ఉందన్నారు. కానీ ఈ ముగ్గురి భూమిని కూడా దుంప సంగ్రామారెడ్డి, రవేంద్ర రెడ్డి, కోటి రెడ్డి, దొంగ డాకమెంట్లతో దూరక్రమణకు ప్రయత్నిస్తున్నారన్నారు. 2022 సంవత్సరంలో అప్పటి జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేయగా ఒంగోలు ఆర్డీవోకు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. కానీ అప్పటినుండి ఆర్డిఓ సంతనూతలపాడు ఎమ్మార్వోను రిపోర్టు పంపమని ఆదేశించిన ఎమ్మార్వో లక్ష్మీనారాయణ రెడ్డి పంప లేదన్నారు. ఈ క్రమంలో జనవరి 21వ తేదీన ఒంగోలు నుంచి 100 మంది రౌడీలను తీసుకువచ్చి ఫ్రెండ్ లైట్‌లు వేసి జెసిబిలతో మాదిగలు వేసుకున్న సాగు పంటను ధ్వంసం చేశారు. సంతనూతలపాడు పోలీసులకు తెలియజేసిన స్పందించలేదు. అంతటా రెచ్చిపోయిన ల్యాండ్ గ్రాఫింగ్ ముఠా మాదిగ మాన్యం చుట్టూ రేకులతో కంచ వేశారన్నారు ఆ భూమికి హక్కుదారులైన మాదిగలు భూమిలోకి వెళితే పోలీసులు నెట్టివేసి తాళాలు వేశారన్నారు. మాదిగ మాన్యం భూమిని ఆక్రమించిన దుంపా ల్యాండ్ గ్రాఫింగ్ ముఠాను ఎస్సీ ఎస్టీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు నీలం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దారా అంజయ్య, మేడికొండ మురళి పత్రా బంగారం, జీ. వరత్నం, ఆదినారాయ తదితరులతో పాటు మాదిగ మన్యం బాధితులు జేసిని కలిసి మాదిగల మన్యం మాదిగలకు స్వాధీనం చేయాలని ఫిర్యాదు చేశారు.

## 42 రోజుల సమ్మె కాలపు అంగన్వాడీలకు హామీలను అమలు చేయాలి



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో 42 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ దోర్నాల ప్రాజెక్టు కార్యాలయం వద్ద దీక్షలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు డి.తిరుపతిరెడ్డి మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం రూ.26వేలు అమలు చేయాలని, గ్రాడ్యుటి అమలకు గైడ్లైన్స్ తయారు చేయాలని, వేతనంతో కూడిన మెడికల్ లీవ్‌లు ఇవ్వాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అంగన్వాడీలకు వర్తింపజేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మే నెల వేసవి సెలవులకు సంబంధించిన జీవోను వెంటనే విడుదల చేయాలని, ప్రీస్కూల్లో బలోపేతం చేయాలని, 5 సంవత్సరాలలో పిల్లలందరిని కచ్చితంగా అంగన్వాడి సెంటర్ లోనే చేర్పించాలని జీవో విడుదల చేయాలని, అంగన్వాడి సెంటర్ల పిల్లలకు తల్లికి వందనం అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అంగన్వాడి సమస్యల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి విడనాడాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కె ముంతాజ్, వెంకటరత్నం, భారతి, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 25న పాఠశాల వ్యవస్థాపకుల సంస్మరణ దినోత్సవం

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాల వ్యవస్థాపకుల 82 వ సంస్మరణ దినోత్సవం ఈ నెల 25న నిర్వహించనున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పులికొండ మల్లికార్జునరావు సోమవారం తెలిపారు.ఈ సందర్భంగా ఆయాన మాట్లాడుతూ ఉదయం నుంచి పాఠశాలలో కార్యక్రమాలతో పాటు, పాఠశాల వ్యవస్థాపకుల సంస్మరణ దినోత్సవం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులతో పాటు పలువురు వక్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు.సభానంతరం విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు.బహుమతి ప్రధానం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## రామచంద్రగౌడ్ నీ చరిత్ర మాకు తెలుసు

### ఎస్సీ కులాల మధ్య చిచ్చు పెట్టొద్దు

### రాజుపాలెంలో బాధిత కుటుంబానికి అండగా ఉంటాం

### కలెక్టరేట్ 'మీకోసం'లో జేసికి బిళ్లా చెన్నయ్య వినతి




ఒంగోలు, మేజర్‌న్యూస్ : రామచంద్ర గౌడ్ నీ చరిత్ర అందరికి తెలుసు, నీ భాగోతం త్వరలో బయట పెడతామని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య హెచ్చరించారు. ఇటీవల కాలంలో రాజుపాలెంలో ఎస్సీ అమ్మాయి, గౌడ అబ్బాయి ప్రేమ వివాహం, ఆ వివాహం అనంతరం గౌడ పెద్దలు ఆ కుటుంబాన్ని గ్రామ బహిష్కరణ అంటూ వచ్చిన వార్తలు విదితమే. ఈ క్రమంలో బాధిత కుటుంబానికి మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య అండగా నిలిచారు. ఎస్పీ గ్రీవెన్స్‌లో ఇచ్చినా ఆర్డీవో విచారణ జరిగింది. కాని పూర్తి స్థాయిలో ఆ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఈ క్రమంలో బాధిత కటుంబ సభ్యులతో కలిసి సోమవారం కలెక్టరేట్ మీకోసంలో బిళ్లా చెన్నయ్య ఫిర్యాదు చేశారు. ఈనెల 7వ తేదీన శనివారం సాయంత్రం రాజుపాలెంలో గ్రామకుల పెద్దలు రామచంద్రయ్యచే గ్రామ గౌడ కులస్తులందరిని ఏకం చేసి పంచాయితీ పెట్టి ఊరి నుండి బహిష్కరించాలని నిర్ణయానికి వచ్చారు. జేసికి వివరించారు. కాని గౌడ కులంలో ఉన్న రామచంద్రరెడ్డి అనే వ్యక్తి రాజుపాలెం గ్రామంలో ఎస్సీలను రెచ్చగొట్టి తప్పుదోవ పట్టిస్తూ ఎస్సీ కులాల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఊరుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. కులాల మధ్య చిచ్చు పెడుతున్న రామచంద్ర గౌడ్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# సీఎం చంద్రబాబు పర్యటన విజయవంతం చేయాలి




సి.యస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్ర అభివృద్ధి ప్రధాత, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 25వతేదీన మార్కాపురం జిల్లా దోర్నాల సమీపంలో వెలుగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ శంఖుస్థాపన సందర్భంగా జరుగు బహిరంగసభలో మం డలం నుండి టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు అధికసంఖ్యలో పాల్గొని ముఖ్య మంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, ఒం గోలు పార్లమెంట్ టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నాగిశెట్టి చినమాల కొండయ్య పలువురు నాయ కులు అన్నారు. సోమవారం స్థానిక మండల టిడిపి కార్యాలయంలో టిడిపి కుటుంబ సభ్యుల,కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడానికి జీవనాధా రమైన వెలుగొండ ప్రాజెక్టు త్వరితగతిన పూర్తిచే యడానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గట్టిపట్టుదలతో వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేసినట్లు అందులో భాగంగా నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి గుత్తేదారులకు అధికారులకు ప్రజాప్రతినిధులకు సలహాలు సూచనలు ఇవ్వడానికి పర్యటన చేస్తున్నట్లు అందులో భాగంగా దోర్నాల సమీపంలో జరిగే బహిరంగసభను కనిగిరి ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్య క్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసిం హారెడ్డి అధ్వర్యంలో మండలంలోని టిడిపి కూటమి ప్రజాప్రతినిధులు, నాయ కులు, అభిమానులు భారీగా పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. ఈ సమావే శంలో బొబ్బూరి రమేష్, యన్.సి.మాల కొండయ్య, గుజ్జులతిరపతయ్య,మన్నేపల్లి శ్రీని వాసులు, ఉపసర్పంచ్ పాములపాటి నరసయ్య, సొసైటీ చైర్మన్ చెరుకుపల్లె వెంకటరెడ్డి, కె.వెంక టకొండ య్య, బత్తుల వెంకటాద్రి, కె.యేసురత్నం, కె.మహ బూబ్ బాషా, అమడసాని బాలకేశవరెడ్డి, పోకల మాల్యాద్రి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రిటైర్డ్ ఉపాధ్యాయులు షేక్ ఖాజా హుస్సేన్, వంటిపెంట మాలకొండారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని మాచవరం జడ్పి ఉన్నత పాఠశాలలో మాదక ద్రవ్యాలు వలన కలిగే నష్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే లక్ష్యాలను నిర్దేశించుకొని సాధించే దిశగా క్రమశిక్షతో చదివి ఉన్నత స్థాయికి చేరాలని సూచించారు. ఈ సందర్భంగా షేక్ ఖాజా హుస్సే న్ పాఠశాల అభివృద్ధికి స్వచ్ఛందగా 5 వేలు రూపాయలు ప్రధానోపాధ్యాయులు షేక్ సంధాని బాషాకు అందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భాస్కర్ నారాయణ, రుషే ంద్ర, ఏ.శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు రెడ్డి, వయోలా, ర మా, విజయలక్ష్మి, సిద్దారెడ్డి, రామకృష్ణ, పద్మ పాల్గున్నారు.



## 25న రాష్ట్రోపాధ్యాయ సమర శంఖం

బాపట్ల మేజర్ న్యూస్: కూటమి ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన ప్రకారం ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు ఆర్థిక బకాయిలు చెల్లించాలని,12 వ పి ఆర్ సి కమిషన్ నియమించి తక్షణమే IR (మధ్యంతర భృతి) ప్రకటించాలని, సి పి ఎస్ రద్దు చేసి పాత పెన్షన్ అమలు చేయాలని, ఉద్యోగులు రిటైరైన వెంటనే పెన్షన్ ప్రయో జనాలు కల్పించాలనే డిమాండ్లతో రాష్ట్రోపాధ్యాయ సంఘం ఫిబ్రవరి 25 తేదీన విజయవాడలో తలపెట్టిన సమర శం ఖం ధర్నాలో బాపట్ల జిల్లాలోని ఉపాధ్యాయులు అందరూ పాల్గొని ధర్నా విజయవంతం చేయవలసిందిగా ఉపాధ్యా యులకు STU బాపట్ల జిల్లా అధ్యక్షుడు బడుగు శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బాపట్ల జిల్లా కార్యాల యంలో సమర శంఖం పోస్టర్ ను ఆవిష్కరించారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గుడివాడ అమరనాథ్ మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయులకు పెన్షనర్లకు 34 వేల కోట్లు ఆర్థిక బకాయిలు తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. విజయవాడ వేదికగా ఉపాధ్యాయులు చేస్తున్న పోరాటానికి రాష్ట్ర ప్రభుత్వం దిగిరావాలన్నారు. మూడవ దశలో భాగంగా 25న చలో విజయవాడ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. సీనియర్ కామ్రేడ్ షేక్ జిలా ని, బాపట్ల మండల శాఖ అధ్యక్షులు ఏవి నారా యణ, అన్నం శ్రీని వాసరావు తదితర ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సభను విజయవంతానికి జనసేన పిలుపు

**సూర్యప్రతినిధి, మార్కాపురం**



ఈ నెల 25న మార్కాపురంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్ర బాబు నాయుడు బహిరంగ సభను విజయవంతం చేయాలని జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్ పిలుపునిచ్చారు. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారిగా జిల్లాకు విచ్చేయడం ఆనందదా యకమని, జిల్లా ఏర్పాటు చేసినందుకు ఆయనకు ప్రజలు కృతజ్ఞతలు తెలియజేసే సదవకాశమిదని పేర్కొంటూ, ఈ సందర్భంగా సభకు భారీ సంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. ఈ మేరకు ఇమ్మడి కాశీనాథ్ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి గడప గడపకు తిరుగుతూ ప్రజలను చైతన్య పరుస్తూ సభకు ఆహ్వానించారు. రాష్ట్ర అభివృద్ధి, జిల్లా పురోగతికి ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేపడుతున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించి, సభను విజయవంతం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పఠాన్ హుసేన్ ఖాన్ , గఫార్, జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, మార్కాపురం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థాన కమిటీ ధర్మకర్త విజయరావు నరసింహారావు, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ లక్ష్మీ రాజ్యం, మార్కాపురం ఏఎంసీ డైరెక్టర్ పూజాలక్ష్మి, ఉమ్మడి రవీంద్ర, పిన్నెబోయిన శ్రీనివాసులు, తిరుపతయ్య, దుగ్గి రామిరెడ్డి, కంభం వెంకటరమణ, బట్టగిరి మురళిధర్ రెడ్డి, మట్టం శ్రీనివాసులు, ఇ.పిచ్చయ్య, జనసేన పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కిట్స్ కళాశాలలో జిల్లాస్థాయి క్రీడల పోటీలు



మార్కాపురం, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లాలో విద్యా రంగంలో విశిష్ట గుర్తింపు పొందిన కృష్ణ చైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ మార్కాపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి క్రీడా పోటీలు కిట్స్ కేప్ 2 కె 26" ఘనంగా ప్రారంభమయ్యాయి. జిల్లా నలుమూలల నుండి వచ్చిన క్రీడాకారులు, విద్యార్థులు, అధ్యాపకుల సమక్షంలో జరిగిన ఈ ప్రారంభోత్సవం వైభవంగా సాగింది.సంస్థ కార్యదర్శి, ప్రతినిధి అన్నా కృష్ణ చైతన్య ముఖ్య అతిథిగా హాజరై క్రీడోత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డా.వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.రంగ నాయకులు, క్రీడల కన్వీనర్ రామ్మోహన్, క్రీడా కమిటీ సభ్యులు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యా ర్థులు పాల్గొన్నారు. మార్చ్ పాస్ట్ సందర్భంగా దళాలు సమన్వయంతో అడుగులు వేస్తూ ముఖ్య అతిథికి గౌరవ వందనం సమర్పించాయి. ప్రేక్షకుల ప్రశంసలు అందుకున్న ఈ మార్చ్ పాస్ట్‌కు ప్రత్యేక మూల్యాంకనం నిర్వహించబ డింది. తదుపరి జాతీయ పతాకాన్ని ముఖ్య అతిథి ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం కళాశాల పతాకం, క్రీడోత్సవ పతాకాన్ని ఆవిష్కరించారు. ఒలింపిక్ క్రీడా జ్యోతి ర్యాలీ నిర్వహించబడింది. ప్రతిభా వంతులైన విద్యార్థులు జ్యోతిని మైదానానికి తీసుకువచ్చి ముఖ్య అతిథికి అందజేశారు. అన్నా కృష్ణ చైతన్య క్రీడా జ్యోతిని వెలిగిం చడంతో క్రీడోత్సవాలకు అధికారిక శ్రీకారం చుట్టబడింది. జిల్లాలోని యువ క్రీడాకారులకు ఉత్తమ వేదికగా కిట్స్ కళాశాల నిలుస్తుందని చెప్పారు. అన్ని క్రీడా పోటీలు ప్రారంభించారు.

## ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు ప్రారంభం

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సోమవారం ఇంటర్మీడియట్ పరీక్షలు మండల కేంద్రమైన కస్తూర్బా గాంధీ విద్యాలయం నందు ప్రశాంతంగా ప్రారంభం అయినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు సబ్జెక్టు పరీక్ష నిర్వహించారు. కెజిబివి పరీక్షా కేంద్రం నందు కెజిబివి విద్యార్థులు మండలంలోని శీలంవారిపల్లె కె.వి.నరసయ్య లక్ష్మమ్మ ప్లస్ కళాశాల, సిఎస్‌పురం రత్నం జూనియర్ కళాశాలలకు చెందిన మొత్తం 140మంది విద్యార్థులకు గాను 126 మంది విద్యార్థులు హాజరైనట్లు పరీక్ష కేంద్రం చీఫ్ సూపరెండెంట్ జి.రమణయ్య, డిపార్ట్మెంట్ అధికారి డి.బ్రహ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాన్ని సమగ్రశిక్ష జిల్లా అసిస్టెంట్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ అనిల్ కుమార్ సందర్శించి పరీక్షల నిర్వాహణ ఏర్పాట్లను పరిశీలించారు.

## తప్పిపోయిన బాలిక తల్లిదండ్రులకు అప్పగింత



కనిగిరి, మేజర్‌న్యూస్: తప్పిపోయిన చిన్నారి బాలికను అరగంట వ్యవధిలోనే తల్లిదండ్రులకు అప్పగించిన సంఘటన కనిగిరి పట్టణంలో చోటు చేసుకుంది. సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో పొదిలి మండలం తలమల్ల గ్రామానికి చెందిన మితుకుల్ల మమత నాలుగేళ్ల కుమార్తె మోక్షితను హాస్పిటల్‌లో చూపించేందుకు సుబ్బారెడ్డి హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. రక్త పరీక్షల నిమిత్తం మమత లోపలికి వెళ్లి తిరిగి వచ్చేసరికి తన కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. దీంతో ఆమె కనిగిరి పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. ఈ విషయాన్ని కనిగిరి సీఐ యు.శ్రీనివాసులు, ఎస్సై జి.సందీప్ తమ సిబ్బందితో పట్టణంలో సీసీ కెమెరాలు ద్వారా, చుట్టుపక్కల ప్రదేశాలలో క్షుణ్ణంగా పరిశీలించి మంచినీటి దొరువు వద్ద బాలికను గుర్తించారు. తమ పాపను క్షేమంగా తమ వద్దకు చేర్చిన పోలీస్ అధికారులకు పాప తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.




## గమనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్‌పై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత సులభంగా అందించేందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మనమిత్ర - వాట్సాప్ గవర్నెన్స్ సేవలపై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం కనిగిరి పట్టణంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రజలు తమ మొబైల్ ఫోన్‌లో 9552300009 నంబర్‌కు హాయ్ అని వాట్సాప్ మెసేజ్ పంపడం ద్వారా ప్రభుత్వానికి సంబంధించిన పలు సేవలు పొందవచ్చని తెలిపారు. ప్రభుత్వ పథకాల సమాచారం తదితర సేవలను సులభంగా పొందవచ్చని వివరించారు. డిజిటల్ సేవలను ప్రతి ఒక్కరూ విని యోగించుకుని విద్యార్థులు, యువత గ్రామీణ ప్రాంతాల్లో కూడా అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డాన్స్ మాస్టర్ సురేష్, ప్రవేట్ అధ్యాపకులు అంతోని స్థానిక యువత, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహ హస్తం రోగులకు అన్నదానం

కనిగిరి, మేజర్ న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం స్నేహహస్తం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులు, వారి బంధువులు, పేదవారికి ఉచిత భోజన వసతి కల్పించారు.ఈ సంధర్భంగా ట్రస్ట్ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ పేదవారికి ఆహారం సమకూర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. మనం చేసే చిన్న సహాయం కూడా ఎన్నో కుటుంబాల్లో వెలుగు నింపుతుందన్నారు .సేవా కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది,స్నేహహస్తం సభ్యులు శివశంకర్ , మీరా మొహిద్దిన్, బాల చెన్నయ్య, కిషోర్ బాబు, కాసింపీరా, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.



## తిమ్మారెడ్డిపల్లిలో పశువుల దాణా పంపిణీ

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామ రైతు సేవ కేంద్రం వద్ద ప్రభుత్వం సబ్సిడీ పథకం కింద మంజూరు చేసిన పశువుల దాణాలు ముప్పాళ్ళపాడు సొసైటీ బ్యాంక్ చైర్మన్, కుందురు నారాయణరెడ్డి, నీటి సంఘం చైర్మన్ శ్రీనివాసులు రెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ పాల్గొని రైతులకు పంపిణీ చేశారు.